కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 17 డిసెంబర్ 2023 16 పేజీలు

## రాజన్న సేవలో నూతన అదనపు కలెక్టర్ గౌతమీ



8లో...

# గ్రామాల్లో ఇక ప్రజావాణి




2 లో..

నెలలో రెండు రోజులు నిర్వహణ

అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. హైద్రాబాద్ ప్రజా భవన్ వద్ద వారంలో రెండు రోజుల పాటు ప్రజావాణి నిర్వహించి సమస్యలపై ప్రజలు అందజేసే వినతిపత్రాలను స్వీకరిస్తున్నారు. పెద్ద ఎత్తున ప్రజలు సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తుండడంతో స్పందన లభిస్తుంది. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా ప్రజాభవన్‌కు చేరుకుని బారులు తీరి వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో నిర్వహించిన సమావేశంలో పట్టణ, గ్రామ స్థాయిల్లో కూడా ప్రజా వాణి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు



దేశమంతా మోడీ గాలి వీస్తోంది

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ

బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే

బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

2 లో..

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వమైనా బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను బయట పెట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలని ఆయన సంచలన వ్యాఖ్యలను చేశారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

2 లో..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రభాతవార్త:** బడిలో టీచర్లు చెప్పే పాఠాలు పిల్లలకు అర్థమయి వాటిని గుర్తుపెట్టుకునేలా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పూజారి గౌతమి

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పూజారి గౌతమి శనివారం బాద్యతలు స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాద పూర్వకంగా కలిసి తన జాయినింగ్ రిపోర్టును అందజేశారు. అనంతరం కలెక్టర్ గౌతమికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. 2021 బ్యాచ్‌కు చెందిన గౌతమి తన మొదటి పరీక్షలోనే 317 ర్యాంక్ తెచ్చుకుని ఐఎఎస్ సాదించారు. మంచిర్యాలలో కలెక్టర్‌గా ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు.



16 లో..

# గ్రామస్థాయిలో ప్రజావాణి

మొదటి పేజి తురువాయి..

రాష్ట్ర రాజధానికి వచ్చి సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాలంటే దూరభారంతో పాటు సమయం తీసుకుంటుంది. ఈ క్రమంలో పట్టణ, గ్రామాల స్థాయిల్లో ప్రజావాణి నిర్వహిస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించవచ్చుని హైద్రాబాద్ వరకు రావాల్సిన అవసరం ఉండదనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ప్రతి నెలలో రెండు రోజుల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజావాణి సభలు నిర్వహిస్తే క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ప్రజల నుండి వచ్చే విన్నపాలు, ఫిర్యాధులు డిజిటలైజేషన్ చేయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు స్టేటస్‌ను తెలపాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైద్రాబాద్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఈ విషయమై ముఖ్యమంత్రి చర్చించారు. పట్టణ, గ్రామ స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఏర్పడడంతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. ఎంతో మంది రేషన్ కార్డుల నిమిత్తం దరఖాస్తులు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ముందు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఎంతో మంది అర్హులు తెల్లరేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు అవసరం ఉండడంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా త్వరలో కొత్త రేషన్ కార్డులు మంజూరుకు చర్యలు తీసుకుంటుంది. అంతే కాకుండా గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎంతో మంది అర్హులకు అందలేదు. గత ప్రభుత్వం లాటరీ పద్దతిలో లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడంతో అర్హులైన కొందరు ఇళ్లు రాక నష్టపోయారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అన్ని గ్రామాల్లో అర్హులందరికీ అందజేయాలని ప్రజావాణిలో వినతులు వెల్లువెత్తుతున్నాయి. ఫించన్‌ల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఫించన్ల కోసం దరఖాస్తులు చేసుకుని నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫించన్‌లను పెంచుతున్నట్లు మేనిఫెస్టోలో పేర్కొన్న నేపధ్యంలో ఫించన్లు మంజూరు చేయాలని వినతులు వెల్లువెత్తుతున్నాయి. బిసిల్లోని 14 కులాల వారు రెండవ విడతలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరుతున్నారు. ధరఖాస్తులు చేసుకున్న వారు మూడు నెలలుగా ఆర్థిక సహాయం మంజూరుకై ఎదురు చూస్తున్న నేపధ్యంలో ప్రభుత్వం స్పందించాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు. ఎంతో మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలు రాసేందుకు సిద్దంగా ఉన్నారు. నోటిఫికేషన్లను జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని గతంలో వాయిదా పడిన పోటీ పరీక్షలన్నింటిని వెంటనే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో విన్నవిస్తున్నారు. జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేయాలంటున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రకటించి ఒక్కొక్కటిగా నోటిఫికేషన్‌లు జారీ చేసి భర్తీ చేయాలంటున్నారు. నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వ ంపై ఎంతో ఆశలు పెట్టుకున్న నేపధ్యంలో ఏ మేరకు న్యాయం చేయనుందో నిరుదో ్యగులు వేచి చూస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచ్‌లు వివిధ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, అప్పుల ఊబి నుండి గట్టెక్కించాలని పలువురు సర్పంచ్‌లు విన్నవించారు. రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో పల్లెవెలుగు బస్సుల సంఖ్యను పెంచాలని, అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలని, మధ్యాహ్న భోజన పథక కార్మికుల బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని మరెన్నో సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజావాణిలో విన్నవిస్తున్నారు. దీంతో స్పందించిన ప్రభుత్వం పట్టణాలు, గ్రామ స్థాయిల్లోనే ప్రజావాణి నిర్వహిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండడంతో పాటు క్షేత్ర స్థాయిలోనే సమస్యలు పరిష్కరించవచ్చునే ఆలోచనకు వచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో త ్వరలో షెడ్యూల్‌ను నిర్ణయించి నెలలో రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామస్థాయిల్లో ప్రజావాణి నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుండి ధరఖాస్తులను సీ ్వకరించేందుకు నమూనా పత్రాన్ని రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నమూనా పత్రాలను రూపొందిసు ్తన్నారు. ప్రజావాణితో క్షేత్రస్థాయిలో ఎక్కువ మొత్తంలో సమస్యలు పరిష్కారం కానున్నాయి. ప్రతి ఒక్కరు హైద్రాబాద్ వెళ్లకుండా ఉండేందుకు పట్టణ, గ్రామ స్థాయిల్లో ప్రజావాణి ఉపయోగపడనుంది.

# పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు





మొదటి పేజి తురువాయి..

లేకపోతే వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ, కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఈ విషయంలో మినహాయించాలని కోరారు. శనివారం కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం నిర్వహించారు. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారని, వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టి వాళ్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా, సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారన్నారు. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలి అని డిమాండ్ చేశారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామంటూ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్‌ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందు కివ్వలేకపోయారని, రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారని, ప్రభుత్వ భూములను ఎందుకు అమ్ముకున్నారని ఆయన ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకు ఇయ్యలేదు, నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని, దేశమంతా మోడీ ఆధ్వర్యంలో బీజేపీ గాలి వీస్తోందన్నారు. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోడీ ప్రభుత్వము కేంద్రంలో అధికారంలోకి వస్తుందని సర్వే సంస్థలు చెబుతున్నాయన్నారు. తెలంగాణలోనూ మోడీగాలి వీస్తోందని, బీజేపీకి పోటీ రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రమేనన్నారు. బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించదాన్నారు. బీజేపీ చేయాల్సిందల్లా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని ఇంటికి తీసుకెళ్లడమేమని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలి

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్16,ప్రభాతవార్త

విద్యార్థుల ప్రగతిలో ఉపాద్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం మండలం లోని ముడుపుగల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక దృక్పధాన్ని ప్రోత్స హించా లన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి విద్యార్థికి ఒక రీడింగ్ కార్నర్ ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాద్యాయులకు ఎల్లప్పుడు తల్లిదండ్రు లతో కమ్యూనికేషన్ ఉండాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించా లన్నారు. విద్యార్థులను ఇతరులతో ఎప్పుడు పోల్చి చూడ కూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్.వెంకటేశ్వర్‌రావు, ఎసిజిఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులు నిత్యం తెలుసుకోవాలన్నారు. సమా వేశానికి అధికసంఖ్యలో తల్లిదండ్రులు హాజరుకావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

మొదటి పేజి తురువాయి..





శనివారం కొత్తపల్లి మండలం చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న పిల్లలను పలకరిస్తూ వారి భోజనం వివరాలను అడిగారు. పాఠశాలలో పిల్లలకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యహ్న భోజనంలో పౌష్టికతను అందించే పప్పు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన మెను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం 9వ తరగతి విద్యార్థుల సెలబస్ గురించి అడిగి తెలుసుకుని సైన్స్ సబ్జెక్టులోని కొన్ని ప్రశ్నలను వేస్తూ సమాధానం చెప్పలేని పిల్లలకు ఉదాహారణ పూర్వకంగా వివరించారు. విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో పాఠాలను టీచర్లు అర్థం అయ్యేలా వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర టీచర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**- సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తా**

**- అడిషనల్ కలెక్టర్ సుహాసిని**

*జనగామ టౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త :*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహిళ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నుంచి గాయత్రి ఫంక్షన్‌హాల్ వరకు నిర్వహించే ఈ ర్యాలీని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.సుహాసిని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ మీరు వికలాంగులు కాదని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. అదేవిధంగా ఇటీవల ధర్మకంచ స్టేడియంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని అభినందించి బహుమతులను అందచేశారు. అనంతరం జిల్లా సంఘం కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డీఆర్‌డీవో ముగులయ్య, జనగామ ఎంపీపీ కళింగరాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్, డీఎస్‌వో రోజారాణి, జనగామ ఎస్ఐ శ్వేత, జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, డీసీపీవోలు రమాదేవి, ఫ్లోరెన్స్, దివ్యాంగుల కమిటీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎఐటియుసిని గెలిపించుకుందాం... సింగరేణిని కాపాడుకుందాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈసారి జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించుకొని, ప్రైవేటీకరణ నుంచి సింగరేణిని కాపాడుకోవాలని ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య కార్మికులకు పిలుపు నిచ్చారు. సింగరేణి ఓసిపి 2 సిహెచ్‌పిలో ఎఐటియుసి ఫిట్ సహాయ కార్యదర్శి అల్లి రమేష్ అధ్యక్షతన శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి పుట్టింది మొదలు ఇప్పటి వరకు ఎఐటియుసి యూనియన్ అనేక హక్కులను సాధించిన ఘనత ఉందని అన్నారు. అలాంటి హక్కులను మిగతా కార్మిక సంఘాలు కాలరాస్తూ కార్మికులకు తీరని నష్టాన్ని చేకూరుతున్నాయని అన్నారు. అలాంటి సంఘటాలకు సరైన గుణపాఠం చెప్పాలని, ఎఐటియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, జిగురు రవీందర్, బి.అన్నారావు, బి.శ్యాంసన్, గంధం సాంబ శివరావు, బుర్ర తిరుపతి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, నారాయణ, రాజ్‌కుమార్, కిషోర్, రాజేంద్ర ప్రసాద్, రాకేష్, సమ్మయ్య, మహేందర్, రాజశేఖర్, యాదగిరి తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు కనగర్తి విద్యార్థి ఎంపిక

ఓదెల, ప్రభాత వార్త:





ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఓదెల మండలం దాసరి పద్మ హన్మయ్య జడ్‌పిహెచ్‌ఎస్ కనగర్తి పాఠశాల 10వ తరగతి విద్యార్థి గుంటి కావ్య జిల్లా స్థాయిలో మొదటిస్థానం లో నిలిచి బంగారు పథకాన్ని సాధించింది. 23న కామారెడ్డిలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణం అని హెడ్ మాస్టర్ ఎర్ర రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. ధర్మారం ఎస్ఐ విద్యార్థిని గుంటి కావ్యకు బహుమతి అందజేశారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు మన మండలం నుండి విద్యార్థి ఎంపిక పట్ల ఎంఈవో ఆరెపల్లి రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. అర్హత సాధించిన విద్యార్థినికి, క్రీడలకు ప్రోత్సహిస్తున్న పాఠశాల హెచ్‌ఎం ఎర్ర రమేష్ కు పిఈటి శ్రీ విష్ణు కు అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో సోమిడి సులోచనస్వామి కూతురు అనూషఅనిల్, అలాగే అన్నారం గ్రామంలో ఆకుల అరుణ భీమరాజు కూతురు రమ్యసంతోష్‌రెడ్డి వివాహ వేడుకలో శనివారం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, పిట్టల మధు, పార్నంది కిషన్, పిట్టల శ్రీనివాస్, కవ్వల రవీందర్, రాజేందర్‌రెడ్డి, సందీప్, పురం అనిల్, దండబోయిన శేఖర్, పెంచాల శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## " కుంగ్ ఫూ " లో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థినులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో నాంసానిపల్లి లో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశంలో విద్యార్థినీలు పెనుకుల కృష్ణ ప్రియ 7వ తరగతి, కూనరవు సహస్ర 3వ తరగతిలకు " కుంగ్ ఫూ " శిక్షణ యందు నైపుణ్యత కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన పిటిఎం సమావేశంలో ఎంపిపి కునారపు రేణుక దేవి చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కందుల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి సునీత, డ్రాగన్స్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ కొండిల్లా సదానందం, ఉపాధ్యాయులు ఐలయ్య, మాధవి, సురేష్, శ్రీనివాస్ విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిపి రేణుక విద్యార్థులను ఉద్దేశించి నేటి సమాజంలో విద్యతో పాటు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ లాంటి కళలు బాలికలకు తప్పనిసరిగా అవసరమని గుర్తు చేశారు. విద్యార్థులకు తన తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో ఉండాలి

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... విద్యార్థుల ప్రగతి పైన చర్చించారు. విద్యార్థిని, విద్యార్థులు మంచిగా చదవి ఉన్నతమైనటువంటి స్థానాలలో ఉండాలని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ఆకాంక్ష అని వారన్నారు. విద్యార్థులు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని అందరూ మంచిగా చదివి 10వ తరగతి పరీక్షలలో పదికి పది జీపిఏ సాధించాలని అన్నారు. అదే విధంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేష్ మాట్లాడుతూ..... తల్లిదండ్రులు పిల్లల యొక్క హాజరుపై చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్టూడెంట్ ఫ్రెండ్లీ టీచర్ శారద మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థుల ఎదుగుదలకు ముఖ్యమైన సూచనలు చేసి సోషల్ మీడియా పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏ విధమైనటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పిల్లలని హెచ్చరిస్తూ అదే విధంగా తల్లిదండ్రులకి తగిన సూచనలు చేశారు. జెండర్ ఈ క్వాలిటీలో భాగంగా అమ్మాయిలను, అబ్బాయిలను ఒకే రకంగా చూడాలని, అమ్మాయిల పట్ల వివక్ష లేకుండా చూడాలని, అమ్మాయిలను, అబ్బాయిలతో సమానంగా పెంచాలని అన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మహిళ ఆత్మహత్య

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండలం అడ్డాబోర్ తండా గ్రామానికిచెందిన లావుడ్య శీల(30) అనే వివాహిత శనివారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మానసిక స్థితి సరిగా లేక లావుడ్య శీల పలు మార్లు ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందన్నారు. శనివారం ఉదయం ఇంట్లో తన భర్త లేచి చూసే సమయానికి స్టోర్ రూంలోని ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి భర్త మోహన్ ఫిర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. మృతురాలు శీలకు కూతురు,కుమారుడు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**- ఒకరి పరిస్థితి విషమం**


శంకరపట్నం, ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ లారీ, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.... జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన బెల్లంకొండ ఆకాష్, అతని స్నేహితులు పైడిపల్లి రాకేష్, ఆకాష్, మ్యాదగోని శ్రావణ్ లు హన్మకొండ నుండి వేములవాడకు వెళ్తుండగా మార్గమధ్యంలో తాడికల్ శివారులో లారీ - కారు ఢీకొట్టింది. శ్రావణ్, ఆకాష్ అక్కడికక్కడే మృతి చెందారని, రాకేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స పొందుతున్నాడని, మృతుడు ఆకాష్ తండ్రి బెల్లంకొండ రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇంటర్‌వర్శిటీ పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త : హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న సయ్యద్ ముబీన్, బీకాం మొద టి సంవత్సరం చదువుతున్న రెహానా విద్యార్థులు కాకతీయ విశ్వవిద్యాలయం తరుపున చండీగఢ్ విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ వర్సిటీ రెజ్లింగ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీలకు ఎంపికయ్యారని యూనివర్శిటీకి, కళాశాలకు మంచి పేరు తీసుకవచ్చారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య శనివారం తన చాంబర్‌లో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎటిటీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు పథకాలు చేరవేసేందుకే వికాసిత్ భారత సంకల్పయాత్ర

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల పట్టణంలోని స్థానిక మినీ స్టేడియంలో భారత ప్రధాని నరేంద్రమోడీ వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని వర్చువల్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావుతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి.భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను,అభివృద్ధిని తెలంగాణ ప్రజలకు చేరవేసేందుకు ఉద్దేశించిందే ఈ వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం.కేంద్ర పథకాల లబ్దిదారులను ఈ సంకల్ప యాత్రలో భాగస్వాములు చేయడంతో పాటుగా,అన్ని అర్హతలున్నా పథకాల లబ్దిపొందని వారికోసం రిజిస్ట్రేషన్ చేయించడం ఈ కార్యక్రమంలో భాగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీర బత్తిని అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, సుంకెట దశరథ్ రెడ్డి,బొద్దు పెద్ద గంగారాం,జింబర్తి దివాకర్, మంచే రాజేష్,ముద్దం రాము,గాదాసు రాజేందర్, కొక్కిస సత్యం,జున్ను రాజేందర్,కొక్కుల గణేష్,కర్నే నరసింహారెడ్డి ,మహిళా మోర్చా నాయకురాలు,బిజెపి నాయకులు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి ఎంపీటీసీ పంచిరి విజయ్,యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్‌లు కోరుట్ల డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా గ్రామాలకు రెండు,మూడు ట్రిప్పుల బసును వేసి సౌకర్యం కల్పించాలని కోరారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో తల్లిదండ్రుల, గురువుల పాత్ర వెలకట్టలేనిది

**- మోటివేషన్ స్పీకర్ తిరుపతి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం తాడూరు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సర్టిఫైడ్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ తిరుపతి విద్యార్థులను మోటివేషన్ చేశారు. ఈ మేరకు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల, గురువుల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించడం కోసం నిరంతరం కఠోరంగా క్రమ చేయాలని తిరుపతి వివరించారు. ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై, యువతపై విపరీతంగా ఉందని, దాని భారీ నుంచి విద్యార్థులను బయటకు తీసుకు వస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికులకు పెన్షన్‌లు ఇవ్వాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




58సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ. 5వేల పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, కార్యదర్శి రామిల్ల రాంబాబులు అన్నారు. పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ ంసదర్భంగా వారు మాట్లాడుతూ బోర్డు నుండి గుర్తింపు పొందిన కార్డుదారులకు పెన్షన్ ఇవ్వాలని కార్డు పొందే లబ్దిదారులకు వారి పిల్లలకు సహజ మరణం పొందితే మూడు లక్షలు, పిల్లల పెళ్లిళ్లు, ప్రసూతీలకు రెండ లక్షల రూపాయలు అందించాలన్నారు. డిమాండ్ల సాధన కొరకు జనవరి 7న డివిజన్ కేంద్ర సమావేశం ఏర్పాటు చేయనున్నామని, ఈ సమావేశానికి బీఓసీ రాష్ట్ర కార్యదరి ్శ ఎం.ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్రం, చెన్న విశ్వనాథం, సమీర్, ఉస్మాన్, రహీం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ నర్సింగరావును పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామ ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు తండ్రి లక్ష్మయ్య ఇటీవల మృతిచెందగా, శనివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు ఎంపీటీసీ నర్సింగరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ముందుగా మృతుడి లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మండల నాయకులు గట్టు శ్రీధర్, పిట్టల మధు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్ పాల్గొన్నారు.






## ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:





కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తోట నారాయణ అధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలను,పట్టణలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఈ5సంవత్సరాలు అయా గ్రామాల సర్పంచులు గ్రామాల పురోగతికి ఎంతో సహకరించారన్నారు. ప్రజాత్రినిధుల కృషితోనే కేంద్ర ప్రభుత్వం నుండి దీన్ దయాల్ అవార్డు సాధించమన్నారు. కాంగ్రెష్ ప్రభుత్వ మొదటి అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర గవర్నర్ రెండు రోజుల క్రితం చేసిన ప్రసంగం హాస్యాస్పదంగా ఉందన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్ ప్రయాణంలో పల్లెవెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సులు కాకుండ అన్ని బస్సులను అమలయ్యేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. వచ్చేనెల సర్పంచుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా అయాగ్రామాల సర్పంచులకు శాలవలతో ఎంపీపీ తోట నారాయణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ దారిశెట్టి లావణ్య,వైస్ ఎంపీపీ చీటి స్వరూప,ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపీఓ నీరజ,అధికారులు, సర్పంచులు,ఎంపిటీసీలు,పీఎసీఎస్ చైర్మెన్లు, పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో ముగిసిన వర్క్‌షాప్

తిమ్మాపూర్ ప్రభాత వార్త:




మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా టాస్క్ ఆద్వర్యంలో ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీస్ అంశంపై ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న వర్క్ షాప్ నేటితో ముగిసినట్లుగా కళాశాల చైర్మన్ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రెనర్ సిరిచందన మాట్లాడుతూ విద్యార్దులు ఫ్రంట్ ఎండ్ టెక్నాలాజీస్ వాడుకొని వారి యొక్క స్వంత వెబ్‌సైట్‌ను రూపొందించుకోవడంతో పాటుగా వెబ్‌డిజైనర్‌గా స్థిరపడాలంటే ఈ టెక్నాలాజీ ఎంతో ఉపయోగపడతుందని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ సీ.హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్దులు తమ అకాడమిక్స్‌తో పాటు ఇలాంటి వర్క్‌షాప్‌లో పాల్గొనడం ద్వారా కొత్త టెక్నాలజీ పై అవగాహన పురుగుతుంని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,యన్ చంద్రమౌళి విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు..

# డీలర్ల సమస్యల పరిష్కారానికి టిడియల్ఎ నిరంతరాయంగా కృషి

## తెలంగాణ యల్పీజి డీలర్ల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వంట గ్యాస్ డీలర్ల సమస్యల పరిష్కారానికి టిడియల్ఎ నిరంతరాయంగా కృషి చేస్తున్నదని తెలంగాణ యల్పీజి డీలర్ల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.జగిత్యాల పద్మనాయక వేడుకల మందిరంలో శనివారం నాడు నిర్వహించిన కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాల ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అతిత్వరలో డెలివరీ సిబ్బంది, మెకానిక్,మన్డేటరీ తనిఖీచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి సెట్విన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. సెట్విన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వుండే యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారికి శిక్షణ యిచ్చి వారికి సర్టిఫికేట్ ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో యల్పీ జి కొరకు సేవలు పొందు తామని తెలిపారు.రూ.500 లకే సిలిండర్‌పై ప్రభుత్వం ఇంకా విధి విధానాలు రూపొందించలేదని అతి త్వరలో నేరుగా కస్టమర్లకు నగదు బదిలీ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టే అవకాశం ఉందని తెలిపారు.ఈ కెవైసిని కస్టమర్లు మొబైల్ ఆప్ ద్వారా నిర్వహించు కోవచ్చుని దానికి ఆఫీసులకు రావాల్సిన అవసరం లేదని తెలిపారు.టిడియల్ఎ ప్రధాన కార్యదర్శి శ్రీచరణ్ మాట్లాడుతూ పౌర సరఫరా శాఖ ద్వారా ప్రతి ఏటా పొందే లైసెన్స్‌ను జీవితకాల లైసెన్సుగా మార్చేందుకు సంఘం కృషి చేసిందని తెలిపారు.డీలర్లు యల్పీజి వ్యాపారాన్ని సక్రమంగా నిర్వహించడానికి వీలుగా ఆయిల్ కంపెనీల మార్గదర్శకాలు పాటించాలని కోరారు.గ్రామీణ రవాణా చార్జీలను వెంటనే సవరించాలి. ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు ఆయన తెలిపారు.ఉమ్మడి రాష్ట్రపూర్వ యల్పీజి ప్రధాన కార్యదర్శి పివి మదన్‌మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం సిలిండర్లపై రాయితీలు పెంచే విధంగా ఆలోచన వున్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు డీలర్లు చొరవ చూపాలని కోరారు.రూ.500 లకే యల్పీజి సిలిండర్ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తు న్నందున విధివిధానాల ఖరారులో యల్పీజి డీలర్ల సంఘాన్ని ప్రభుత్వం భాగస్వామ్యం చేసే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు యల్పీజి రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఐలారెడ్డి,రాష్ట్ర బాధ్యులు హరికృష్ణ, నాయుడు, సురేందర్, సతీష్,రవీందర్, నీలా,వెంకటరెడ్డి, సతీష్,ప్రవీణ్,రాంరెడ్డి,మెర్తాడ్ సీను, ఆర్.వెంకటరెడ్డి, అగర్వాల్,బుజ్జ, వెంగళరావు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభతులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఆటో కార్మికుల నిరసన ర్యాలీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



ఆర్టీసి బస్సులలో మహిళల ఉచిత ప్రయాణంతో తమ ఉపాధి దెబ్బతిన్నదని కొడిమ్యాల మండల కేంద్రంలో ఆటో కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు.శనివారం కొడిమ్యాల బస్టాండ్ నుండి అంగడిబజార్, మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణంతో తాము ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలను సాదుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రతినెల జీవన భృతి కింద రూ.10వేలు,రూ.5 లక్షల జీవిత భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ఈ నిరసన ర్యాలీకి సామాజిక కార్యకర్త బింగి మనోజ్‌కుమార్ హాజరై సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఆటో నడిస్తే తప్పా కుటుంబాలు పోషించడం భారంగా ఉంటుందని అన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు పార్లపెల్లి జలేంధర్, కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు పార్లపెల్లి ప్రభుదాస్,పూడూర్ అధ్యక్షులు బొంతల మల్లేశం, నాచుపల్లి సతీష్,మండల ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూమిలో గల ఆక్రమణ నిర్మాణాలు తొలగింపు

## ఈఓ పి.వేణుగోపాల్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని మార్కెట్ వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో గల హోటల్‌ను దేవాలయ స్థలం నుండి తొలగించి శనివారం చుట్టూ గోడ నిర్మాణం దేవాలయ శాఖ అధికారులు చేపట్టారు.అలాగే వాణినగర్ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయ సర్వే నెంబర్ 171లో ఆక్రమణ నిర్మాణాలను దేవాలయ శాఖ ఉన్నతాధికారులు సూచనల మేరకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి.వేణుగోపాల్,జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రవికిషన్ ఆధ్వర్యంలో తొలగించారు.ఆలయ ఈఓ పి.వేణుగోపాల్ మాట్లాడుతూ దేవాలయ భూమిలో అక్రమాలకు చోటు లేదని ఆక్రమణలను సహించేది లేదని ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఈవో అనూష,సిబ్బంది, రాయికల్,జగిత్యాల, మేడిపల్లి మండల దూపదీప నైవేద్య అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేడిచెల్మెల భూమాచారి గత 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను,హిమ్మత్‌రావుపేట గ్రామానికి చెందిన సామల రాజేశం గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా,శనివారం చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, తిర్మలాపూర్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పోలు రాజేందర్,బిఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని వేణుగోపాలరావు, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం కొడిమ్యాల మండల అధ్యక్షులు ఎండి అక్బర్,నీలగిరి విద్యాసాగర్‌రావు,ఆకునూరి మల్లయ్య,అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# చదువుతో పాటు ఆరోగ్యం-రక్షణ కోసం సూచనలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బుగ్గారం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ వెల్గొండ పాఠశాలలో పాఠశాల ప్రాదానోపాద్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో జగిత్యాల అరుణ హాస్పిటల్,పిల్లల వైద్యులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య రీత్యా ఎలాంటి ఫుడ్ అందించాలి,వారికి చదువులో ఎలా సహకరించాలో సవివరంగా చెప్పారు.అనంతరం విద్యార్థులకు స్ఫూర్తి నింపే విధంగా చదువు ప్రాముఖ్యత దానికి ఎలా చదువాలి ఎలా కాల నిర్ణయపట్టిక వేసుకొని దాన్ని పాటించాలి,మీరు ఇప్పుడున్న సౌకర్యాలను ఉపయోగించుకొని టివికి,ఫోన్‌లకు దూరంగా ఉంటే అద్భుతమైన భవిష్యత్తు మీదే అని విద్యార్థులలో స్ఫూర్తి నింపారు.మీకు ఎప్పుడు ఆరోగ్య సమస్య తలెత్తిన మా దావఖానాలో ఉచితంగా వెల్గొండ విద్యార్థులు అందరికీ సేవలు అందిస్తానని అలాగే పాఠశాలకు ఏమైనా అవసరాలు ఉంటే నాకు తెలియజేస్తే వాటిని తీర్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ వారి అమూల్య సమయాన్ని మా పిల్లల కోసం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్‌ను శాలువాతో సత్కరించారు.అలాగే విద్యార్థుల అభివృద్ధికై మా ఉపాధ్యాయ బృందం అందరం కలిసి కృషి చేస్తానని మాపై నమ్మకం ఉంచి విద్యార్థులను ప్రతి రోజు పాఠశాలకు పంపాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు వికాస్,నరేష్‌ల విద్యార్థులకు రూపాయలు 3000 విలువ చేసే విద్యార్థి డైరీలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో 40 మంది తల్లిదండ్రులు,గ్రామ సర్పంచ్ తిరుపతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఐకెపి సిబ్బంది

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఐకెపి కార్యాలయ ఆవరణలో ఐకెపి మహిళా సిబ్బంది పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మహిళా సిబ్బంది మాట్లాడుతూ ఉచిత బస్సు వలన ఇంట్లో ఖర్చులు తగ్గడంతో పాటు, మహిళలుకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని,అలాగే ఐకెపి విఓఏలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు కూడా జారీ చేయడం వల్ల మా పనులకు గుర్తింపు లభించిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.రూరల్,అర్బన్ మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్‌లు మరియ,మంగ,సిబ్బంది పద్మ,విఓఏల మండల ప్రతినిధులు జల,స్వప్న,రమ,జ్యోతి,రజితలతో పాటు రెండు మండలాల విఓఏలు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్య పడవద్దు...మీకు అండగా మేమున్నాం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని, కార్యకర్తలకు అండగా ఉంటూ...అందరికి అందుబాటులో ఉంటామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ, మండల స్థాయి కార్య కర్తల సమావేశం శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడ వద్దని ఎన్నికలు అన్నాక గెలుపు ఓటమిలు సర్వసాధారణమని తెలి పారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటామని, నిలబడిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి గెలుపు కోసం కృషి చేయాలని, త్వరలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కోరుట్ల సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకరావాలని కార్యకర్తలను కోరారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కనుక కార్యకర్తలు కూడా తమ వంతు బాధ్యత తీసుకుని ప్రజా సంక్షేమానికి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే దానిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, నాయకులు రాంప్రసాద్, మహిపాల్‌రెడ్డి, గోరుమంతుల ప్రవీన్, అందె మారుతి, అందె భవితారాణి, గుడా శ్రీకాంత్‌రెడ్డి, కాంతం రాజమ్, పూదరి నర్సాగౌడ్, కొమొరెడ్డి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం రసాభాస

**-ఎమ్మెల్యే సంజయ్‌పై అనుకూలంగా మాట్లాడిన నాయబ్ తహసీల్దార్**
**-వాఖ్యలపై కాంగ్రెస్ ఎంపిటిసి తీవ్ర అగ్రహం**
**-కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల వాగ్వాదం**
**-శాంతింపజేసిన మండల స్థాయి అధికారులు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి కాటిపెల్లి సరోజన అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం కొంతసేపు రసభసగా మారింది. వివరాల్లోకి వెళితే నాయబ్ తహసీల్దార్ శ్రావణి మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజ య్ చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం అద్భు తంగా ఉందని, దీంతో ప్రజల సమస్యలు సత్వరంగా పరిష్కారమే అవుతా యని తరుచూ అనడంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన రేగుంట గ్రామ ఎంపిటిసి గడ్డం శ్రీని వాస్‌రెడ్డి ఆమె వాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పందిం చిన నాయబ్ తహసీల్దార్ శ్రావణి మాట్లాడుతూ ఎవరైనా ఎక్కువగా మాట్లాడితే సదరు ప్రజా ప్రతినిధిపై పరువు నష్టం దావా వేస్తానని సమావేశంలో చెప్పడం కొసమెరుపు.



# మద్యం, డబ్బులు పంచకుండా అర్వింద్ పోటీ చేశారు

**-కార్యకర్తల కృషి అభినందనీయం**
**-బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

శాసన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అర్వింద్ ధర్మపురి ఓటర్లకు మద్యం, డబ్బులు పంచకుండా అన్ని పార్టీలకు వినూత్నంగా పోటీచేశారాని ఎన్నికల సమయంలో బిజెపి బూత్ స్థాయి కార్యకర్తలు చేసిన సమిష్టి కృషి అభినందనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ తెలిపారు. పట్టణంలో కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఇంచార్జి చెట్లపల్లి సుకేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా నిజాయితీగా అర్వింద్ ధర్మపురి ఎన్నికల్లో పోటీ చేశారాని టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు విచ్చల విడిగా డబ్బులు, మద్యాన్ని ఓటర్లకు పంచారాని ఒక్క రూపాయి కూడ పంచకుండా అర్వింద్ 61వేలకు పైచిలుకు ఓట్లను కైవసం చేసుకున్నాడాని నైతికంగా బిజెపి విజయం సాధించిందని తెలిపారు. ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిజెపి అండగా ఉంటుందని నేడు పట్టణంలోని నరేంధర్‌రెడ్డి గార్డెన్స్‌లో కోరుట్ల నియోజకవర్గ బిజెపి స్థాయి సమావేశం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి పాల్గొనన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, సీనియర్ నాయకులు డా.రఘు, బిజెవైఎం నాయకుడు దొనికెల నవీన్, యాదగిరి బాబు, బద్దం గంగాధర్, రాజ్‌పాల్‌రెడ్డి, జకరయ్య, సత్య నారాయణ, రుద్ర శ్రీనివాస్, వడ్డెపల్లి శ్రీనివాస్, జక్కుల జగదీష్, కొత్త సురేష్, లక్ష్మినారాయణ, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో దొంగల హల్‌చల్



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో శుక్రవారం రా త్రి దొంగలు హల్‌చల్ చేశారు. తాళం ఉన్న ఇళ్ళకు చోరి చేసి తాళం ఉన్న ఇళ్ళల్లో చోరి చేసి తాళాలు పగులగొట్టి దొంగలు దొంగతనం చేశారాని మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ శనివారం తెలిపారు. సంఘట స్థలానికి చేరుకున్న సిఐ, సిఐ క్లూ సిబ్బంది వచ్చి పరిశీలించారు. అర్థరాత్రి సమయంలో మల్లాపూర్ గ్రామంలోని ఎసి్స కాలనీలో గుర్తు తెలియని దొంగలు తాళం వేసినటువంటి ఇళ్ళను టార్గెట్ చేసి నాలుగు ఇళ్ళల్లో, తాళం వేసి ఉన్న అంగన్‌వాడీ స్కూల్ తాళం పగులగొట్టి దొంగతనం చేశారు. ఇట్టి సంఘటనలో మొత్తం నాలుగు తులాల బంగారం, రెండు కెజిల వెండి వస్తువులను దొంగతనం చేసినట్లు సమాచారం. బాధితులైనటువంటి బుర్రం అరవింద్, మాతె విమలల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## వర్షకొండ హై స్కూల్‌లో పేరెంట్స్ కమిటి సమావేశం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ హై స్కూల్‌లో హెచ్ఎం రాజేంధర్ ఆధ్వర్యంలో విద్యార్థుల పెరెంట్స్ కమిటి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటి సమావేశంలో హెచ్ఎం రాజేంధర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలు, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి గురించి సమావేశంలో వివరించారు. అంతేకాకుండా విద్యార్థుల చదువులో తమ వంతు పాత్రనే కాకుండా విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకట్, ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, జి.శ్రీనివాస్, శివకృష్ణ, ఇమ్మానియల్, మురళి, మారుతి, భాగ్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశ్యాలకు 1998-99 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంలో రూ.22వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేయగా సర్పంచ్ లత సత్యనారాయణ, ఎంపిటిసి తిమ్మని రాములు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మండలోజి రవీంధర్, మార్గం రాజేంధర్, గంట గంగాధర్, గడ్డం మహేష్, అనికేశ్వర్, రాజేంధర్, పాఠశాల హెచ్ఎం రాజన్న, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో మహిళా సాధికారికతపై అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

స్థానిక నవ్య బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు మహిళలకు విద్య,వివిధ రంగాల్లో ఉన్నత స్థితికి ఎలా చేరుకోవాలో,బేటి బచావో బేటి పడావో,మహిళలకు ఉన్న చట్టాల గురించి,మహిళా సాధికారికత గురించి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జగిత్యాల కె.అశ్విని (జిల్లా మిషన్ కోర్డినేటర్) కె.గౌతమి,హేమశ్రీల ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్,అధ్యాపకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలుకుతాం

**- సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 16, ప్రభాతవార్త ః

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు భారీ స్వాగతం పలుకుతామని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తెలిపారు. శనివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్‌గా నియమించిన తరువాత మొదటిసారిగా ఆదివారం సిరిసిల్లకు వస్తున్న సందర్భంగా మానేరు బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రాహానికి, గాందీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, నేతన్న విగ్రహాలకు పూలమాలలు వేస్తారని తెలిపారు. ఈ స్వాగత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, సూర దేవరాజ్, సామల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.




# రైస్ మిల్లు ను తనిఖీ చేసిన కాలుష్య నియంత్రణ అధికారులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామ శివారులోని రైస్ మిల్లును శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారి బిక్షపతి తనిఖీ చేశారు. మొలంగూర్ గ్రామానికి చెందిన దాసారపు నరేందర్, కిష్టయ్య, శారదలు రైస్ మిల్లు పక్కన వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయ భూమిలో కూరగాయలు సాగు చేస్తున్న కూరగాయల పంటపై పడి తీవ్ర నష్టం జరుగుతుంది. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి కూరగాయాలు సాగు చేస్తే రైస్ మిల్లుతో వచ్చిన ఉనుకతో పంట నష్టం వాటిల్లుతుందని, ఇటీవల దాసారపు శారద రామగుండం కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. శారద ఫిర్యాదు మేరకు శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. శారద ఫిర్యాదు మేరకు శనివారం కాలుష్య నియంత్రణ మండలి డిఈ బిక్షపతి మొలంగూర్ గ్రామంలోని మినీ రైస్‌మిల్లును పరిశీలించారు. రైస్ మిల్లు ఆవరణలతో పాటు పంట భూముల్లో పడుతున్న దుమ్ము, ఊకా, తౌడును గుర్తించారు. రైస్ మిల్లు చుట్టూ ప్రహరీ నిర్మించుకోకుండా ఖాళీగా వదిలేయడంతో కూరగాయాల సాగుపై పడి నష్టం వాటిల్లినట్టు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు గుర్తించారు. యజమాని ఎస్థాను భేగ్ ను రైస్ మిల్లుకు పొల్యూషన్ సర్టిఫికేట్ ఉందా అని ప్రశ్నించారు. రైతులు పండించిన ధాన్యాన్ని మరపట్టి ఇస్తున్నామని, పొల్యూషన్ సర్టిఫికేట్ లేనట్టు డిఈ బిక్షపతి కి రైస్‌మిల్ యజమాని స్పష్టం చేశారు. కూరగాయాల పంటలకు నష్టం వాటిల్లకుండా తెర ఏర్పాటు చేసుకోవాలని రైస్ మిల్లు యజమానికి అధికారులు సూచించారు. తమకు రైస్ మిల్లుతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని దాసరపు శారద, నరేందర్, కిష్టయ్యలు అధికారుల ముందు గోడు వెల్లబోసుకున్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య ద్వారానే పిల్లల్లో మానసిక అభివృద్ధి

**ఐసిడిఎస్ రూరల్ సూపర్వైజర్ లావణ్య**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



పూర్వ ప్రాథమిక విద్యా ద్వారానే పిల్లల్లో సృజనాత్మకత, మానసిక అభివృద్ధి కలుగుతుందని ఐసిడిఎస్ జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు. జగిత్యాల మండలం మోరపల్లి అంగన్వాడీ కేంద్రం-2లో శనివారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారాన్ని అందించడంతో పాటు ఆటపాటల విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పిల్లల్లో మానసిక వికాసంతోఓ పాటు సృజనాత్మకత, ఇతర నైపుణ్యాలు అలవడతాయని తెలిపారు. 6 సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపి అక్కడ నిర్వహించే ప్రీస్కూల్ విద్యను నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంకోజు పద్మరాణి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పంతకాని శ్రీనివాస్

కాళేశ్వరం(మహదేవపూర్), డిసెంబర్ 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన పంతకాని శ్రీనివాస్‌ను బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు గండి చెరువు వెంకన్న గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు గండి చెరువు వెంకన్న గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రామాయణంకు పూర్వ వైభవం రావాలి

**-- జిల్లా సాంస్కృతిక కళాకారుల అధ్యక్షులు వంగ సుధాకర్**

శంకరపట్నం, ప్రభాత వార్త:

రామాయణాలకు గ్రామాల్లో పూర్వ వైభవం రావాలని, ఇందుకు అన్ని వర్గాల వారు ప్రోత్సహించాలని జిల్లా సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ అధ్యక్షులు వంగ సుధాకర్ అన్నారు. శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో చిరుతల రామాయణం పట్టాభిషేక కళాకారుల మహోత్సవ నాటక ప్రదర్శన మూడోరోజు వైభవంగా శుక్రవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రంగస్థలం సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ పాల్గొని జ్యోతి ప్రజల్వన చేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో చిరుతల రామాయణం, యాక్షగానం లాంటి కార్యక్రమాలు మరుగున పడినాయని, అలాంటి కార్యక్రమాలు తిరిగి వెలుగులోకి తీసుకొచ్చి కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ప్రాచీన కళలను బ్రతికించే బాధ్యత అందరూ తీసుకోవాలని కోరారు. ఎందరో కళాకారులు గ్రామీణ ప్రాంతాల్లో నిరుత్సాహంతో ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయారని, అలాంటి వారిని గుర్తించి ఉత్సాహాన్ని నింపి ప్రోత్సహాన్ని నివ్వాలని సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రమణా రెడ్డి, ఎంపిటిసి మోతె భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, రామాయణం పంతులు నూనె రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కోశాధికారి నల్లగోని రమేష్, శంకరపట్నం మండల అధ్యక్షులు దొంగల రాజయ్య, కార్యదర్శి సదానందం, జిల్లా సహాయ కార్యదర్శి వీరెల్లి రామచంద్ర రెడ్డి, మాడ రాజిరెడ్డి, జిల్లా డైరెక్టర్ మానకొండూరు మండల అధ్యక్షులు పిట్టల సంపత్, కార్యదర్శి పోలవేని సంపత్, వివిధ గ్రామాల కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

# మెరిట్ జాబితా ప్రదర్శన

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 16, ప్రభాతవార్త ః

రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబందాల అధికారి కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన సిబ్బందిని భర్తీ చేసేందుకు వీలుగా వచ్చిన దరఖాస్తుల్లో అర్హులైన అభ్యర్థుల నుంచి మెరిట్ జాబితా వివరానలు జిల్లా పౌర సంబందాల అధికారి కార్యాలయంలో ఈ నెల 15 నుంచి ప్రదర్శిస్తున్నట్లు డిపిఆర్ఓ మామిండ్ల దశరథం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతితో ఒక ఎపిఆర్ఓ పోస్ట్‌కు సంబందించి 1 ః 5 నిష్పత్తిలో, ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటో గ్రాఫర్) పోస్ట్‌కు ముగ్గురు మాత్రమే అర్హత సాదించడం వారి వివరాలను ఐడిఓసి లోని నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. ఒక పబ్లిసిటి అసిస్టెంట్ (వీడియా గ్రాఫర్) పోస్ట్‌కు రెండు దరఖాస్తులు రాగా వారికి సరిపడా విద్యా అర్హతలు లేవని ఆయన తెలిపారు. ఒక ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్‌కు సంబందించి ఎంపానల్డ్ ఔట్ సోర్సింగ్ ఏజన్సీ నుంచి అభ్యర్థిని ఇవ్వాల్సిందిగా సూచించినట్లు తెలిపారు. మెరిట్ జాబితాకు సంబందించి ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 18వ తేది సాయంత్రం 5 గంటల్లోగా కార్యాలయ పని వేళల్లో డిపిఆర్ఓ కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

# ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షునిగా సురుగు శ్రీనివాస్ మాదిగ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఎమ్మార్పిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా సురుగు శ్రీనివాస్ మాదిగ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జీ గంధమల నాగభూషణ్ అధ్యక్షతన జరిగిన ఎంఎస్పీ, ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో ఎమ్మార్పిఎస్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా సురుగు శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధిగా బిరుదుల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మోకినపల్లి సతీష్, ఉపాధ్యాక్షులుగా తడగొండ విజయ్, మోతె సురేష్, జగార్ల నరేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురుగు శ్రీనివాస్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా మాదిగల, ఉప కులాల హక్కుల కోసం పోరాడుతూనే, సమాజంలోని అన్ని వర్గాల పక్షాన నిలబడి పాలకులతో పోరాడుతూ సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర ఎమ్మార్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగదని అన్నారు. భవిష్యత్‌లో మాదిగల పక్షాన నిలబడి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో క్రియాశీలకంగా పనిచేస్తా అని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇంచార్జీ గంధమల నాగభూషణ్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ, జగిత్యాల జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# మడక సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేసిన కలెక్టర్

ఓదెల, ప్రభాత వార్త:

ఇసుక లారీల రవాణా ద్వారా అనధికార వ్యవహారాలు నిర్వహిస్తూ, గ్రామ అభివృద్ధి పేరున డబ్బులు వసూలు చేస్తున్న తీరుపై ఫిర్యాదు నేపథ్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివరాల ప్రకారం.... ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన సర్పంచ్ మ్యాడగోని భాగ్యమ్మ తో పాటు గ్రామ ఉప సర్పంచ్ కోట నిరంజన్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు గోషిక రాజేష్ చేసిన ఫిర్యాదు నేపథ్యంలో సాగిన విచారణ అంశాల తాలుకా వివరాలతో ఇసుక సంబంధిత రవాణా లారీలపై సర్పంచ్ పాలకవర్గం ఆమోదం లేకుండా గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటి మడక పేరు మీద రసీదు బుక్కులు పెట్టి వసూలు చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ సొంతంగా కేడిసిసి పొత్కపల్లి బ్యాంక్ అకౌంట్ లో జమ చేసి బ్యాంక్ అకౌంట్ ద్వారా సుమారు 11 లక్షల రూపాయల డ్రా చేయడం ద్వారా జరిగిన దుర్వినియోగంగా విచారణ అధికారి ద్వారా వెళ్ళడైంది. దాని నివేదిక అంశాల ద్వారా బయటపడిన అక్రమాల తీరుతో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ ను సస్పెండ్ చేసినట్లు పంచాయతీ విభాగం కలెక్టర్ వెల్లడించారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో ఎమ్మెల్సీ కవిత మాట మంతి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ శాసనమండలి సమావేశం ప్రారంభానికి ముందు చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కార్యాలయంలో తారసపడిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి మాట్లాడిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఫోటోలో మరో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు కూడా ఉన్నారు.



## రాజన్న సేవలో నూతన అదనపు కలెక్టర్ గౌతమీ

మొదటి పేజీ తరువాయి..

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం నూతన అదనపు కలెక్టర్ గౌతమీ దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## రేపటి నుండి వ్యవసాయానికి ఎస్సారెస్పీ నీరు వార బంది పద్దతిన విడుదల

– ఎస్సారెస్పీ ఎస్ఈ జి.శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 18 నుండి యాసంగి వరి పంటకై వార బంది పద్దతిన ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తున్నట్లు ఎస్ఆర్ఎస్పీ ఎస్ఈ జి.శ్రీనివాస్ శనివారం పేర్కొన్నారు.కాకతీయ కాలువ ( లోయర్ మానేరు డ్యాంపైన) పరిధిలోని ఆయకట్టు రైతులకు తెలియజేయునది ఏమనగా,ఈ యాసంగి పంటకు 18 డిసెంబర్ 2023 నుండి ఆయకట్టు పరిధిలోని పంటలకు నీరు ఇవ్వబడును.మొదటి ఏడు రోజులు డిస్ట్రిబ్యూటరీ 53 (జోన్ 1) ఆయకట్టు పరిధి వరకు,తర్వాతి ఎనిమిది రోజులు డి 53 కింది (జోన్ 2) ఆయకట్టుకు ఈ విధంగా ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో సాగునీరు ఇవ్వబడును.ఆయకట్టు రైతులందరూ గమనించవలసిన మరో విషయం ఏమనగా శ్రీరామ్‌నగర్ ప్రాజెక్టులో గత సంవత్సరం కంటే ఈరోజు ఉన్న నీటి సామర్థ్యం తక్కువగా ఉండి యాసంగి పంటకు బోటా బోటిగా సరిపోయే నీరు మాత్రమే ఉన్నందువలన ఆయకట్టు రైతులు విలువైన సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని నీటిపారుదల శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రేపు మండల పరిషత్తు సర్వసభ్యసమావేశం

– హాజరు కానున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** 18న మంథని మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిపి కొండ శంకర్ తెలిపారు.ఈ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. తొలిసారిగా మంత్రి హోదాలో మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్న మంత్రి శ్రీధర్‌బాబుకు ఘనస్వాగతం పలుకుటంతో పాటు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి

– మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని కూనారం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మా ఫ్రెష్ మార్కెట్‌ను కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వయం ఉపాధి కోసం తనకు నచ్చిన రంగంలో వ్యాపారం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ అవకాశాలు రాబోయే రోజుల్లో అద్భుతంగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ జీవితంలో స్థిర పడటానికి అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో అతిథి డాక్టర్ జవ్వాజి రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో నిరుద్యోగుల కోరిక మేరకు ఉద్యోగ రాత పరీక్షలు జరిపి, త్వరగా ఉద్యోగాలు వచ్చేలా త్వరితగతిన చర్యలు జరుగుతుండటం పట్ల కొనియాడారు. ప్రతి యువతకు ప్రభుత్వం తోడ్పాటు కోసం పలు రకాల స్వయం ఉపాధి కోసం రుణాలు అందేలా ప్రభుత్వం కృషి చేసే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ అంజవ్వ ప్రశాంత్, యువ కాంగ్రెస్ నాయకులు ఈర్ల స్వరూప సురేందర్, గుజ్జుల కుమార్, డాక్టర్ జవ్వాజి రాజేష్, దొంకన రవీందర్, ఆంజనేయ రావు, అమిరిశెట్టి కృష్ణ, డివిఎస్ మూర్తి, జాకీర్ భాయ్, కాలనీవాసులు కిష్టయ్య, (ఆర్‌టిడి పోస్ట్ మాస్టర్), నడిపల్లి గోపాల్ రావు, నారాయణ రావు, ఆనంద రావు, బయ్యపు మల్లయ్య, యాదవ్, కొట్టె లక్ష్మినారాయణ, కనపర్తి రంగారావు, రాజకొమురయ్య యాదవ్, ఆగయ్య యాదవ్ తదితరులున్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను ఆర్జీ 2 ఏరియాలో ఘనంగా నిర్వహించాలి

– వేడుకల ఏర్పాట్లపై అధికారులతో ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ నెల 23వ తేదీన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను అనుకున్న సమయంలో పూర్తి చేయాలని జిఎం ఎల్వి.సూర్యనారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి ఘన కీర్తిని తెలియజేసే విధంగా గనుల నమూనాలు, రెస్క్యూ, వైద్య, అటవీ, పర్యావరణం, సింగరేణి సేవా సమితి స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని గనుల నుంచి ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగ సన్మాన గ్రహీతలకు వారి కుటుంబ సభ్యులకు సముచిత స్థానాలు ఏర్పాటు చేయాలని, ఆహ్వానితులను అలరింపజేసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, సీనియర్ సర్వే అధికారి బూక్య దేశాయి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎంవిటిసి మేనేజర్ శ్రీ రంగారెడ్డి, ఇఇ వర్క్‌షాప్ రాంరెడ్డి, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాకృష్ణ, సంక్షేమాధికారి రాజు, ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులున్నారు.



## రైతు బంధు పథకం ఐదు ఎకరాల వరకే వర్తింపజేయాలి

– తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాల నేతలు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని రెండు గుంటల నుండి ఎకరాల వరకు సాగుచేస్తున్న పేద, సన్నకారు, కౌలు రైతులకు మాత్రమే వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హుజూరాబాద్‌లో ప్రజాసంఘాల నాయకులు హుజూరాబాద్ తహసిల్దార్ కె విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, ఖలీద్‌హుస్సేన్, గోపాల్‌రావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వందల ఎకరాల భూములు కల్గిన భూ స్వాములకు, గుట్టలకు, కొండలకు, దుబ్బరాళ్లు కల్గిన భూములకు ఎకరానికి 15వేల రూపాయల చొప్పున ఇస్తూ, కోట్లా రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని నేతలు ఆరోపించారు. దీనివల్ల నిరుపేదలైన రైతులకు, కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకంలో మార్పులు చేసి, 5ఎకరాల లోపు ఉన్నవారికే వర్తింపజేయాలని, అదేవిధంగా రైతుబంధులో మిగిలిన మొత్తాన్ని బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీల వర్గాలు, అగ్రకులాలలోని పేదవర్గాల పిల్లలకు విద్య, ఉపాధి అవకాశాలకు ఆ సొమ్ముకేటాయించాలని ప్రజాసంఘాల నేతలు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తహసిల్దార్‌ను కలిసిన వారిలో నేతలు చందుపట్ల జనార్ధన్, డాక్టర్ తడికమల్ల శేఖర్, కొలిపాక సమ్మయ్య, నమిండ్ల రవీందర్, వేల్పుల ప్రభాకర్, రాం రాజేశ్వర్, మిడిదొడ్డి శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయ్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ మాడవేని నరేష్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పాకిస్తాన్‌పై విజయం సాధించినందుకు గుర్తుగా ప్రతి ఏటా డిసెంబర్ 16న భారత్ విజయ్ దివాస్‌ను జరుపుకుంటుందన్నారు. దేశ చరిత్రలో మరువరాని రోజని, 1971యుద్ధంలో భారత్ పాకిస్తాన్‌పై విజయం సాధించిందన్నారు. 1971యుద్ధంలో భారత సైనిక సామార్థాలు బలపరుచుకునేందుకు ఉపయోగపడిందని, భారత చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయంగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బింగి వెంకటేష్, తిరుమల వాసు, పీసరి నర్సయ్య, చిరుమల్ల ధనుంజయ్, గుజ్జేటి రాజేందర్, ఆర్.శ్రీనివాస్‌రావు, ఆకుల రంజిత్, కలాల సాయిచందు, ఆదిపెల్లి మహేష్, సాగర్, నవీన్‌లతో పాటూ పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## శాతవాహన విశ్వ విద్యాలయ ఖోఖో పోటీల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విశ్వ విద్యాలయాల్లోని విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహించే క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన మహిళల ఖోఖో క్రీడా పోటీల్లో స్థానిక జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల కళాశాల విద్యార్థినుల జట్టు హోరా హోరిగా పోరాడి ఫైనల్‌కు చేరుకొని ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారిణులకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి,స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది.వీరి ప్రతిభను కళాశాల ప్రిన్సిపల్ డా.గోలి శ్రీలత అభినందిస్తూ క్రీడలు నిత్య జీవితంలో ఒక భాగం కావాలని,క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసాన్నిస్తాయని,ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిణులు సౌత్ జోన్ స్థాయిలో ఈనెల 26 నుండి30 వరకు తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే ఖోఖో క్రీడా పోటీల్లో శాతవాహన విశ్వవిద్యాలయం తరపున పాల్గొంటారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.హరిరామ్ లావుడ్యా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యార్థినుల ప్రతిభకు వైస్ ప్రిన్సిపల్,కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు అభినందించారు.



# అల్ఫోర్స్ విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక బ్రేన్ ఫీడ్ ట్రేల్ బ్లేజర్ అవార్డు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం ద్వారా అగ్రగామిగా ఉంటామని, ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసిన వారు అవుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక బ్రేన్ఫీడ్ ట్రేల్ బ్లేజర్ అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విలేకరుల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యతమైన విద్యను విజయవంతంగా అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా అందిస్తూ వారికి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు పొందటానికై ప్రోత్సాహం అందిస్తు విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యాసంస్థలు చేస్తున్న కృషికి, నిరంతర పర్యావేక్షణకు పరిగణలోకి తీసుకొని దక్షిణ భారతదేశంలోని అత్యుత్తమ 5 పాఠశాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థలను ఎంపిక చేయడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డును ప్రముఖ సంస్థ అయిన బ్రేన్ ఫీడ్ వారు శుక్రవారం సాయంత్ర హైదరాబాద్‌లోని ఐటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నలిన రామలక్ష్మి ఎం.డి., శ్రీహరిణి మీడియా లిమిటెడ్, డాక్టర్ ఉషా రెడ్డి, సీఈఓ, జివికె విద్యాసంస్థలు చేతుల మీదుగా స్వీకరించడం జరిగిందని చెప్పారు. విద్యాసంస్థలకు అవార్డు రావడం పట్ల పలు పాఠశాలల యాజమాన్యాలు, విద్యావేత్తలు, సాహితి వేత్తలు, స్వచ్ఛంద సేవా



ప్రతినిధులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప ప్రతీకా అని అభివర్ణిస్తు అభినందిస్తు రాబోయే కాలంలో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అవగాహన కోసమే విక్సిత్ భారత్ సంకల్ప యాత్ర

**- డిఆర్టీప కో-ఆర్డినేటర్ నరేష్**




**ధర్మపురి,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అర్హులైన వారు సంక్షేమ పథకాలు పొందేలా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం విక్సిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిందని డిఆర్డీఎ కో ఆర్డినేటర్ డాక్టర్ నరేష్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో నంది కూడలి వద్ద శనివారం విక్సిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చాలామంది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన లేకపోవడంతో వాటిని పొందలేకపోతున్నారని, అందుకే కేంద్ర ప్రభుత్వం గమనించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలపై అధికారులు కోరుట్ల మున్సిపాలిటీ అన్ని శాఖల ఆధ్వర్యంలో పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాడవేని నరేష్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగంలోని రహస్య పద్ధతి ద్వారా శాసన సభ్యులను ఏ విధంగా ఎన్నుకుంటారో, ఓటు హక్కు ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై స్థానిక 29వ వార్డులోని క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగించుకోవడం అందరి బాధ్యతని, 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ హక్కును నమోదు చేసుకొని ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకొని, నిజాయితీపరులైన, అభివృద్ధి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాటం పద్మ, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ దుస్తులు అందే విధంగా చర్యలు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై సిసిఓసి కమిటీ, పాస్టర్లతో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తన కార్యాలయంలో సమీక్షించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మాట్లాడుతూ కమిటీ సభ్యులతో చర్చించి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే దుస్తులు అందే విధంగా సహాయ పడాలని, ప్రభుత్వం అందించే విందు కార్యక్రమాల్లో కూడా అధికారులతో సమన్వయం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ పండుగ వేడుకలను విజయవంతం



నిర్వహించడంలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ సీనియర్ సహాయకులు అఫ్షాన్ అబ్రార్‌తోపాటు జిల్లాకు సంబంధించిన సిసిఓసి కమిటీ, జిల్లాలోని పాస్టర్లు, తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## భగవతిలో మోటార్ స్కిల్స్ కార్యక్రమం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చిన్నారుల చేతులతో అద్భుతాలు సృష్టించగలరని, వారిలోని సృజనాత్మకతను వెలికి తీస్తూ చేసే మోటార్ స్కిల్స్ కార్యక్రమం భగవతి పాఠశాల ప్రీ కిడ్స్‌తో చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రీ కిడ్స్ చిన్నారులు పాల్గొన్నగా కార్యక్రమానికి భగవతి పాఠశాల కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి చిన్నారలుకు అభినందనలు తెలుపుతూ ప్రారంభించారు. మోటార్ స్కిల్స్‌లో భాగంగా చిన్నారుల చేతి కండరాలు గట్టిపడడానికి, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా, పప్పులు ఇతర ధాన్యాలతో కలిపి వేరు చేయడం, పిండిని తడపడం, ధాన్యాలను కొలవడం మొదలైన పనులను చిన్నారులకు ఇవ్వగా చిరుధాన్యాలను వరుసక్రమంలో పేరుస్తూ అద్భుతంగా ప్రదర్శించారు. అప్పుడప్పుడే నేర్చుకుంటున్న చిన్నారులు తమ చేతివేళ్ళతో చేసే కార్యక్రమాలు వారిలోని ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని, చేతి వేళ్ళు కూడా గట్టి పడతాయని, సృజనాత్మకత పెరుగుతుందని పాఠశాల కరెస్పాండెంట్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చిన్నారులకు ఆనందాన్ని కూడా కలిగిస్తాయని తెలియజేశారు.

## రోడ్డుపై నిరంతరంగా పారుతున్న
# నిత్య భగీరథ నీటితో ప్రమాదం

**- గత కొన్ని నెలలుగా పట్టించుకోని గ్రామపంచాయితీ అధికారులు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలో కరీంనగర్ వైపు వెళ్ళే పెట్రోల్ పంపు సమీప రహదారిపై గత కొన్ని నెలలుగా రోడ్డుపై పారుతున్న నీటితో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి పూట ఎదురుగా వస్తున్న వాహనం నుండి తప్పించుకోవటానికి పక్కకు జరిగితే ప్రమాదం జరగడం పక్కా అని స్థానికులు ప్రభాతవార్తతో వాపోతున్నారు. నిరంతరాయంగా రోడ్డుపై పారుతున్న ఆ నీరు భగీరథ లీకేజీనా ? లేదా గ్రామపంచాయితీ మంచినీటి పథకం పైప్‌లైన్ లీకేజీనా ? అంటు



ప్రశ్నిస్తున్నారు. ఇలా నిత్యం రోడ్డుపై నీరు పారుతుండటం వలన పాకురు తయారై వాహనాలు సైతం స్కిడ్ అవుతున్నాయని ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. ఈ దారి గుండా నిత్యం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ఈఓపీఆర్‌డీ, పంచాయితీ కార్యదర్శి, ఉన్నత ప్రజాప్రతినిధులు వెళ్తుంటారు. కానీ ఏ ఒక్కరు కూడా ఈ సమస్యపై స్పందించకపోవడం బాధాకరం. కనీసం ఇప్పటికైనా ఈ నిత్య, భగీరథ నీటి లీకేజీని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని చిగురుమామిడి గ్రామ, మండల ప్రజలు కోరుతున్నారు.

## 18న చిగురుమామిడి మండల సర్వసభ్య సమావేశం

**అలంకార ప్రాయమేనా తెలంగాణ క్రీడా ప్రాంగణాల వినియోగం ?**

**ఆటలకు సంబంధించిన క్రీడా సామాగ్రి ఎక్కడ అంటున్న ప్రజలు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల సర్వ సభ్య సమావేశం (జనరల్ బాడీ) ఈ నెల 18వ తేదీ సోమవారం రోజున మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నర్సయ్య శనివారం రోజున తెలిపారు. ఈ సమావేశంలో పదిహేడు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పాల్గొంటారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై తగు చర్చలు, తీర్మాణాలు జరుగుతాయని వారు అన్నారు. ఇప్పటికే మండలంలో ధరణీ భూసమస్యలు గత కొన్ని నెలల నుండి పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఎన్నో యేళ్ళ తరబడి ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల భర్తీపై స్పందన లేదని, గ్రామాల్లో లక్షలాధి రూపాయలు వెచ్చించి నిర్మించిన స్మశాన వాటికలు వాడుకంలోకి రావడం లేదని, పల్లె ప్రకృతి వనాల పరిరక్షణ, పర్యవేక్షణ కరువైందని, గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్ల పనితీరుపై తనిఖీల నిర్వహణ కొనసాగడం లేదని, తెలంగాణ క్రీడా ప్రాంగణాల వినియోగం ఏమైనట్టు, ఆటలకు సంబంధించిన సామాగ్రి ఎక్కడ ఉందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కమలాపూర్‌లో రోడ్డెక్కిన ఆటో యూనియన్లు

**వినతి పత్రం అందజేత**



**కమలాపూర్, ప్రభాత వార్త:**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శనివారం ఆటో యూనియన్ సభ్యులు ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ అప్పులు చేసి ఈఎమ్ఐ లు కట్టుకుంటూ ఆటో కొనుక్కొని నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, కానీ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వలన ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఉపాధీ కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏం పని చేసుకుని జీవనం కొనసాగించాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బతుకులు మారి మా జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని అనుకుంటే ఈ ఉచిత ప్రయాణం వల్ల మా బతుకులు రోడ్డుపాటు అవుతాయని కలలో కూడా ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం ప్రవేశపెట్టక ముందు ఆటో డ్రైవర్ ఒక రోజుకి 800 నుంచి 1000 రూపాయల వరకు సంపాధించుకునే వారిమని, కానీ ఇప్పుడు ఈ పథకం ప్రవేశపెట్టాక రోజుకి 300 రూపాయలు సంపాదించడమే గగనమైపోయిందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోకపోతే ఆత్మహత్య చేసుకోడానికైనా సిద్ధమన్నారు. మరణమే శరణ్యం అన్నట్టుగా మా బతుకులు మారాయని ఆటో డ్రైవర్ల అందరూ ర్యాలీగా వెళ్ళి డిప్యూటి ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లకు మద్ధతుగా కమలాపూర్ పిఏసిఎస్ డైరెక్టర్ తక్కలపల్లి సత్యనారాయణ రావు నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం వలన ఆటో డ్రైవర్ల వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఇప్పుడు వారికి జీవనోపాధి లేకుండా పోయిందని, ఆటో డ్రైవర్లకు ఉపాధీ లేకపోతే వారి కుటుంబం మొత్తం రోడ్డు మీదకి పడిపోతుందని, ఇది ఒక్క ఆటో డ్రైవర్ సమస్య గానే చూడవద్దని ఇది ఒక కుటుంబ సమస్యగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఈ విషయంపై శ్రద్ధ తీసుకుని మంత్రి వర్గ ఉప సంఘాన్ని లేదా నిపుణుల కమిటిని వేసి ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆటో డ్రైవర్ల కి నెలకి 15 వేల నుంచి 20వేల వరకు సాయం అందించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వినియోగదారుల ఇంటి వద్దకే గ్యాస్ ఈకేవైసీ సిబ్బంది

**-భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ప్రశాంత్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 500 కే గ్యాస్ పొందాలంటే ఈకేవైసీ చేయాలని, గ్యాస్ ఏజెన్సీ షాపుల ముందు బారులు తీరి ఇబ్బంది పడుతున్నారని, వినియోగదారుల ఇంటి వద్దకే గ్యాస్ ఈకేవైసీ చేయుటకు ఉద్యోగులు వస్తారని వారికి సహకరించి మీ గ్యాస్ నంబర్, ఆధార్ నంబర్ చెప్పి ఈకేవైసీ చేయించుకొనుటకు సహకరించాలని జమ్మికుంట భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ కంపెనీల ఆదేశం మేరకే ఈకేవైసీలు చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల గ్యాస్ కు సంబంధం లేదని అపోహాలు నమ్మవద్దని కేవలం కంపెనీ ఆదేశం మేరకే ఈకేవైసీలు చేస్తున్నామని వినియోగదారులకు తెలిపారు. ఈ డిసెంబర్ 31వరకు గడువు లేది ఉందని అప్పటికి వినియోగదారులకు ఈకేవైసీ కానట్లయితే గడువు పెంచే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన చెందకూడదని తెలిపారు.

## నేదునూర్‌లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ.హెచ్ లక్ష్మణ్‌రావు ఆద్వర్యంలో తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు లక్ష్మన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క హాజరు, బేసిక్స్ చదవడం , రాయడం, చతుర్విధప్రకియల గురించి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించినట్లుతెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆంగ్లంలో మాట్లాడే విధంగా విద్యార్థులను ప్రోత్సహిం చాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతతో, శుభ్రంగా వంట చేయాలని తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నేదునూర్, గొల్లపల్లి, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూర్ గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు 29 మంది హాజరైనట్లుగా ప్రదానోపాధ్యాయులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఘనీ, ఆనీస్‌ఫాతీమా విద్యార్థులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ నేత

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన హుజురాబాద్ నియోజకవర్గ నేత కోర్ని ధర్మారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్‌బాబు చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ మండల పార్టీ అధ్యక్షులు మాదాసు సునీల్, హెచ్‌పి గ్యాస్ రామడుగు డీలర్ దాసారపు శంకర్, అనిల్ రెడ్డిలు ఉన్నారు.

## ఎస్‌జిఎఫ్ అండర్ 19 చదరంగం పోటీల్లో జాతీయస్థాయికి ఎంపిక

**ఎలిగేడు, ప్రభాతవార్త :**
స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 బాలికల చదరంగం పోటీల్లో ఎలిఏడు మండల కేంద్రానికి తాటిపెల్లి వినీల ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 15,16 తేదీలలో హైదరాబాదులోని చైతన్య కళాశాలలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 19 జాతీయస్థాయి పోటీలు నిర్వహించారు. అందులో వినీల జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు మోడల్‌తో పాటు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 20 నుండి 30 వరకు తమిళనాడులోని వేలూరులో జరిగే బాలికల అండర్ 19 జాతీయ చదరంగం పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## బేతిగల్ లో వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమం..



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి హాజరుకాగా, గ్రామ సర్పంచ్ మోరే సారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా కార్యక్రమ వివరాలను గ్రామ పంచాయతీ ఎల్ఈడి స్క్రీన్ సహాయంతో ప్రదర్శింపబడింది. దీని ద్వారా ప్రజలను భాగస్వాములను చేసే విధంగా నిర్వహించబడుతుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న పథకాలు, సేవలను బ్యాంక్, వ్యవసాయ, ఉపాధీ హామీ, అంగన్‌వాడీ, మంచి నీటి సరఫరా, వైద్యంతో పాటు అధికారులు ప్రజలకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, అరకాల వీరేశలింగం, రాజేశ్వర్ రావు, సుంకరి రమేష్, కసుబోజుల వెంకన్న, సతీష్ రెడ్డి, సదానందం, వెంకన్న, సలీం, ఇమ్రాన్, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, సుమన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ల పట్టివేత

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
పోలీస్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామ శివారులో మొగిలిపేట గ్రామం నుండి వస్తున్న అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, కొమటికొండాపూర్ నుండి ఇబ్రహీంపట్నం వస్తున్నటువంటి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి సంబంధిత మైనింగ్ అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈమేరకు ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ దుస్తులు అందే విధంగా చర్యలు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. జిల్లాలో ఉన్న నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై సిసిఏసి కమిటీ, పాస్టర్లతో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తన కార్యాలయంలో సమీక్షించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మాట్లాడుతూ కమిటీ సభ్యులతో చర్చించి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే దుస్తులు అందే విధంగా సహాయ పడాలని, ప్రభుత్వం అందించే విందు కార్యక్రమాల్లో కూడా అధికారులతో సమన్వయం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ పండుగ వేడుకలను విజయవంతం నిర్వహించడంలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ సీనియర్ సహాయకులు అఫ్జాన్ అబ్రార్‌తోపాటు జిల్లాకు సంబంధించిన సిసిఏసి కమిటీ, జిల్లాలోని పాస్టర్లు, తదితరులున్నారు.

## ప్రభుత్వ, యాజమాన్య అనుకూల సంఘాలను నమ్మవద్దు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఏడవ సారి సింగరేణిలో ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో భాగంగా ప్రచారంలో జాతీయ సంఘాలు ప్రచార ఆర్భాటాలు చేస్తూ కార్మికులను వారి మోసపూరిత మాటలతో మాయ చేయాలని చూస్తున్నారని, గతంలో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేని సంఘాలు ఇప్పుడు పోరాట ఫోజులు పెడుతూ కార్మికులను మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని ఐఎఫ్‌టియు అనుబంధ టిజీఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ అన్నారు. ప్రభుత్వ, యాజమాన్య అనుకూల సంఘాలను కార్మికులు నమ్మవద్దని చెప్పారు. సింగరేణి జిడికె 2వ గని వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న విప్లవ కార్మిక సంఘాలను చక్రంలో సుత్తి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.రాములు, ఈ.నరేష్, ఈ.రామకృష్ణ, ఎం.దుర్గయ్య, రత్నకుమార్, ఎం.కొమురయ్య, ఎండి.యూసుఫ్, ప్రసాద్, జనగామ రాజన్న తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్‌గా ఆది శ్రీనివాస్ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకుల సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో చందుర్తి మండల కేంద్రంలో శనివారం జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వ విప్ కావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆది శ్రీనివాస్ నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేసేలా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ముందుండి పని చేసే అవకాశం రావడం చాలా సంతోషమన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు పద్మ, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, కనకరాజు, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, పొద్దుపొడుపు లింగారెడ్డి, పులి సత్యం గౌడ్, పుల్కం మోహన్, సంటి ప్రసాద్ తదితరులున్నారు.



## అమ్మపరివార్ ఆశ్రమంలో దుప్పట్ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.




గోదావరిఖని విఠల్‌నగర్‌లోని అమ్మ పరివార్ ఆశ్రమంలో ముత్తారం హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు 10 దుప్పట్లను శనివారం అందజేశారు. సామాజిక కార్యకర్త బొజ్జ సురేందర్ మాట్లాడుతూ చలికాలం దృష్ట్యా ఆశ్రమంలోని పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మపరివార్ ఆశ్రమ నిర్వాహకులు హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్‌ను అభినందించారు. కార్యక్రమంలో అమ్మపరివార్ ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది ఉన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం పలుకుతూ చేపట్టే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**-ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా మంథని నియోజక వర్గానికి వస్తున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు నేడు ఘన స్వాగతం పలుకనున్నట్లు ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. మంథని నియోజక వర్గంలోని గొల్లపల్లి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికి, అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీ ద్వారా మంథని నియోజక వర్గ కేంద్రానికి చేరుకోనున్నట్లు తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పెద్దపల్లి వార్త

## నేషనల్ లెవల్ బాక్సింగ్ పోటీలలో ఎంపికైన గాయత్రి విద్యార్థి శ్రీకాంత్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పంజాబ్ రాష్ట్రంలోని చండీగడ్‌లో జనవరి 2024లో నిర్వహించే నేషనల్ లెవెల్ బాక్సింగ్ పోటీలలో శాతవాహన యూనివర్సిటీ తరుపున పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండర్ పిజి కళాశాలలోని ఎం కామ్ ఫస్టియర్ చదువుతున్న పిడుగు శ్రీకాంత్ ఎంపిక కావడం జరిగిందని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ తెలిపారు. బాక్సింగ్ వెయిట్ కేటగిరి (75-81)కేజీలలో సెలెక్ట్ అయినందున శ్రీకాంత్ నేషనల్ లెవెల్ ఛాంపియన్ అవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్, వార్డు కౌన్సెలర్ నూగిళ్ల మల్లయ్య, గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగం (చెస్) పోటీలలో బాలికల అండర్ 14 విభాగంలో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని రాబియా ఫలక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా రైజింగ్ సన్ పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హాకీం ఖాన్, విద్యార్థినిని అభినందించారు.

## వెల్నెస్ న్యూట్రిషన్‌పై అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో విద్యార్థులకు వెల్నెస్‌పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. వెల్నెస్ కోచ్ దురిశెట్టి రజిత, ఉషారాణి, ఆనంద్ పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆరోగ్యం, మన జీవన విధానంలో ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. ముఖ్యంగా స్త్రీలకు వచ్చే సమస్యలు, వాటి పరిష్కారాలు, ఆరోగ్య సూత్రాల గురించి తెలియజేశారు. అదేవిధంగా ఫ్రీ హెల్త్ చెకప్, బిఎంఐ, బిఎంఆర్, హైట్, వెయిట్, బాడీ ఏజ్, టోటల్ బాడీ ఫ్యాట్ గురించి మొదలైన వ్యాధుల గురించి తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవ గాహన కల్పించారు. కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న వైన్స్‌ని తొలగించాలి

**- జిల్లా కన్వీనర్ పూసల విష్ణు**

చొప్పదండి ప్రభాతవార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి శాఖ ఆద్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వద్ద ఉన్నటువంటి చొప్పదండి వైన్స్‌ను తొలగించాలని మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలోని సాయిబాబా గుడి ఆవరణలో నూతన వైన్స్ షాపు ఏర్పాటు చేయడం వల్ల దానికి దగ్గరలో ఉన్నటువంటి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై అధికారులకు విన్నవిస్తే కళాశాలకు ముందు నుండి ఉన్న దారి కాకుండా కళాశాల వెనుకనుండి చాలా దూరంగా దారిని ఏర్పాటు చేశారని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. అలాగే దారి అటవి ప్రాంతంగా ఉండడం వలన విద్యార్థునులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయందోళనకు గురి అవుతున్నారు. ఈ దారి విద్యార్థిని విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోలేకపోతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆయొక్క వైన్స్ షాపును ఇక్కడి నుండి తొలగించి విద్యార్థులకు న్యాయంచేయలని అన్నారు. లేనియెడల అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్, నగర కార్యదర్శి రాజన్నల సాగర్, మునిగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎన్‌ఎస్‌ఎస్ చైర్మెన్ ప్రోగ్రాం అధికారి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పిల్లల కోసం పథకంలో తొలిమెట్టు సాముహిక ఉద్యమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో వాలంటీర్లుగా నియమింపబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను శనివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ చైర్మెన్, మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బూర్ల చంద్రశేఖర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్యలు ఆకస్మికంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగాఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీరామాలయం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వాలంటీర్లు చేస్తున్న సేవలను ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు సాముహిక ఉద్యమాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పనిచేయడం పట్ల అంకితభావం, అనుభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామేశ్వరం, వేణుగోపాల్, హనుమంత్‌రావు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ



కార్యదర్శి వాకటి కరుణ, విద్యాశాఖ కమీషనర్ దేవసేన, జాయింట్ డైరెక్టర్లు యాదగిరి, రాజేంధర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా కల్పించాలి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల సెర్ప్ కార్యాలయంలో విఓఏల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. నిర్దేశించిన బ్యాంక్ లింకేజి రుణాలు ఈ డిసెంబర్, జనవరి లోపు 100 శాతం పూర్తి చేయాలని, అలాగే ఏ నెలకు ఆ నెలలో వాయిదాలు అన్ని సంఘాలు సక్రమంగా చెల్లింపులు జరిగేలా చూడాలని, అలాగే విఓఏ రిజిస్టర్‌లో సంఘాల వివరాలు, సభ్యురాళ్ల పూర్తి వివరాలు నమోదు చేయాలని తద్వారా సంఘాల ఆర్థిక లావాదేవిలు ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో తెలిసే అవకాశం ఉంటుందని, తీసుకున్న ఋణాలతో ఆధాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని, ప్రత్యేక మహిళ రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. సీనియర్ అసిస్టెంట్ వి. గంగాధర్, జూనియర్ అసిస్టెంట్లు దేవయ్య, పి. విద్యాసాగర్, పి. గంగారాం, బి. రవీంధర్, పి. మరియ, మంగ, ఎస్ఎన్ మేనేజర్ రాణి, సమాఖ్య సిబ్బంది, రూరల్, అర్బన్ మండలాల విఓఏలు పాల్గొన్నారు.

## వరంగల్ హాకీ జట్టుకు విద్యార్థుల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :

నయీమ్ నగర్‌లోని హాకీ క్లబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా హాకీ జట్టుకు డి. శ్రీకృష్ణ, పార్థిక్ ధావన్ ధనుష్, ఠాగూర్ అనే ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరని హాకీ క్లబ్ నిర్వాహకులు అభినందించారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సురభి విద్యార్థులు

గంగాధర ప్రభాతవార్త



ఇటివల నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయినట్లు పాఠశాల కరస్పాండెంట్ వీరేశం తెలిపారు. అండర్14, అండర్ 17విభాగంలో 10 మంది విద్యార్థులు ఎంపిక కాగా అండర్14 విభాగంలో యు. దీప్తి, ఎ. వర్ణిక, కె. అశ్విత, సిహెచ్. హర్షిని, ఐ. శ్రీజా, కే స్వాతి, ఎంపికకాగా అండర్ 17 విభాగంలో పి. అనుష్క, ఎంపడి. ఆస్మా, జి. లహారిక, ఆర్. సందీప్‌లు ఎంపికయినట్లు తెలిపారు. చదువుతో పాటు ఆటల్లో రాష్ట్రస్థాయిలో ఎంపికయిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వీరనర్సయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి ఎంపికకు కృషిచేసిన పాఠశాల పిడి. పుల్కం మహేష్‌ను అభినందించారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**యూనియన్ రాష్ట్ర నాయకుడు ఆడగాని జనార్ధన్‌రావు**

పరకాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి బిఎమ్ఎస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఆడగాని జనార్ధన్ రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

చొప్పదండి వార్త



# రాగంపేట పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట పాఠశాలలో ఫిజికల్స్ సైన్స్ స్కూల్ కాంప్లెక్స్ లో మీటింగ్ నిర్వహించారు. ఉన్నతిలో భాగంగా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా స్టెప్స్ ఆధారంగా బొదించాలని హెడ్‌మాస్టర్ లచ్చయ్య తెలిపారు. ఆర్‌పిగా మిల్కూరి శ్రీనివాస్ వ్యవహరించారు. అనంతరం ప్లాస్టిక్ నివారణలో బాగంగా ఫిజికల్ సైన్స్ ఫోరం వారు ఉపాధ్యాయులు అందరికి బట్ట సంచులను అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండలం చొప్పదండి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు

**- ఆరు లీటర్ల నాటుసారా పట్టివేత**

చొప్పదండి ప్రభాతవార్త:



కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. శ్రీనివాస్‌రావు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. నాగేశ్వర్‌రావు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్సై శ్రీనివాస్ ఆద్వర్యంలో చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో శనివారం ఆకస్మికదాడులు నిర్వహించగా, బొనగిరి మల్లేష్ వద్ద 6 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి దాడులలో హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్, కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాలకు అవకాశం కల్పించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు అవకాశం కల్పించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ కేసీఆర్ మంత్రివర్గంలో నలుగురు బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించారరని, మీ మంత్రివర్గంలో కూడా బీసీలకు ఇప్పటికే ఇద్దరికి మంత్రులుగా అవకాశం కల్పించారు కాబట్టి మంత్రివర్గ విస్తరణలో ఎంబీసీలైన రజక సామాజిక వర్గానికి చెందిన ఈర్లపల్లి శంకర్‌కు బొందిలి సామాజిక వర్గానికి చెందిన మఖాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు అవకాశం కల్పించడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు.

# బైక్‌ను లారీ ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16: ద్విచక్ర వాహన్నాన్ని వెనుక నుంచి లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట స్టేజీ వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన షేక్ మహిబెల్లి (53) పాలెం వద్ద ఉన్న వజ్రతేజ రైస్ మిల్లులో రోజువారి కూలీగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం మహిబెల్లి కూలీ పని కోసం రైస్‌మిల్లుకు వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి రాత్రి సమయంలో తన ద్విచక్ర వాహనంపై అయన తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఇబ్రహీంపేట స్టేజీ వద్ద బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో అతనికి రెండు కాళ్ల విరిగిపోయి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు గమనించి 108లో నల్లగొండలోని ప్రభుత్వ అస్పత్రికి



తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఉస్మానియా అస్పత్రికి తరలించగా అక్కడే చికిస్త పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడు కుమారుడు జానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహ్నా పోస్టుమార్టం చేసిన అనంతరం బంధువులకు అప్పగించారు. ఇబ్రహీంపేట స్టేజీ వద్ద తరుచూ ప్రమాదాలు : ఇబ్రహీంపేట స్టేజీ వద్ద తరుచూ ప్రమాదాలు చోటు చేసుకొని వాహనదారులు మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా 167,565 జాతీయ రమదారులు ఉన్న ఇబ్రహీంపేట స్టేజీ వద్ద ప్రమాదా సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు అరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చలో ఢిల్లీ ధర్నాకు తరలి వెళ్లాలి

బీబీనగర్, డిసెంబర్, 16 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుకమారి గణేష్ మాదిగ, ఊట్ల యాదగిరి, చింతల శంకట్, సురుపంగా సుగుణలు కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సం.రాల నుంచి మాదిగల రిజర్వేషన్ కోసం అనేక ఉద్యమాలను చేపట్టామన్నారు. హక్కుల సాధన కోసం చివరి పోరాటంలో భాగంగా ఛలో ఢిల్లీ ధర్నాను చేపట్టామని, అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార ్యక్రమంలో బండారి శ్రీనివాస్, మిరపకాయల బాల్‌నర్సింహా, సిలివేరు జంగమ్మ, స్వామి, బండారి మహేష్, క్రిష్ణ తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణం కోసం విరాళం అందజేత

బీబీనగర్, డిసెంబర్, 16 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ పున నిర్మాణం కోసం చైతన్యపురికి చెందిన భారత శివకుమార్-ధనలక్ష్మీ, నిహారిక, భారత మణెమ్మలు ఆలయ నిర్మాణం కోసం సమకూర్చిన రూ.50116లను శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అదే విధంగా జిలుక పెల్లి నరసి ంహా కుమారులు జిలకపల్లి బసవరాజ్, సర్వేశ్వర్, లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు సైతం తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.50116లను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు, ధర్మకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరేందర్‌రెడ్డి, గ్రామస్తులు రాచమల్ల శ్రీనివాసులు, పురోహితులు రాజశేఖర్ శర్మ, ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్ గుప్తా, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, డబ్బీకార్ రాజేశ్వర్, పల్లెగూడెం సర్పంచు సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, మాజీ సర్పంచు పల్లె యాదిరెడ్డి, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి,



బూరుగుపల్లి నరసింహా సాగర్, పొన్న లక్ష్మీనారాయణ, తమ్మలి ఇస్తారి యాదవ్, దేవులపల్లి హనుమాన్, సిల్వేరు భాను ప్రసాద్ తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 16 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానంలో బాగాంగా శనివారం గుండెబోయిన అంజయ్య, పెద్దిరెడ్డి గోపాల్, గుండెబోయిన వెంకటేశం, బొప్పరబోయిన సతీష్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డా॥సుమన్ కల్యాణ్, పెద్దగోని రమేష్, అంతటి రాము, గుత్తికొండ సుదీర్, నాగరాజు, రాజేష్, సంపత్, కృష్ణ తదితరులున్నారు.

# విద్యార్థులకు దివీస్ పరిశ్రమ తోడ్పాటు ప్రశంసనీయం

చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలు, గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహా అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం సమకూర్చిన సుమారు రూ. 3లక్షల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. పేద ప్రజలకు దివీస్ పరిశ్రమ అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొందకింది అంజిరెడ్డి, జి. వెంకట్‌రెడ్డి, విద్యాకమిటి చైర్మన్లు బత్తుల నర్సింహ్మాగౌడ్, బుస్సు మధుసూదన్, దివీసన సిఎస్ఆర్ ఇంచార్జిలు వల్లూరి వెంకటరాజు, ఎస్. సాయికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


చిట్యాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



తాళాలు వేసి ఉన్న ఇంట్లో దొంగతనాలు చేసే అనుమానిత వ్యక్తి చిట్యాల రైల్వే స్టేషన్‌లో దిగినాడని పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవి తెలిపారు. ఇట్టి వ్యక్తి చిట్యాల పరిసర ప్రాంతాల్లో, చుట్ట ప్రక్కల గ్రామాల్లో దొంగతనం చేసే అవకాశాలు ఉన్నందున, అందరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లు అయితే చిట్యాల పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# ఎమ్మెల్యే వేములను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వేముల వీరేశంను మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకలు పాలెం రాజు గౌడ్, పాలెం నరేష్, గోపగోని సురేష్, మన్నె ప్రసాద్, వలిగొండ యాదగిరి తదితరులు శనివారం హైద్రాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

# విజేతలకు బహుతుల అందజేత

చౌటుప్పల్, డిసెంబర్, 16 ప్రభాతవార్త



కార్గిల్ విజయ దివాస్‌ను పురస్కరించుకుని పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు నార్కట్‌పల్లి హెల్త్ సూపర్‌వైజర్ బడుగు శ్రీరాములు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి, కళాశాల కరస్పాండెట్ సిలివేరు ధనలక్ష్మీ, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, పూజ, యువరాజు, హర్షద, చైతన్య, సౌజన్య తదితరులున్నారు.

# మహా వైభవంగా అయ్యప్ప మండల పూజ

కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రమౌళీశ్వర హరిహరపుత్ర అ య్యప్ప స్వామి దేవాలయంలో శనివారం జరిగిన అయ్యప్ప మండల పూజలో అయ్యప్ప శరణుగోషతో మారుమోగింది. కొండమల్లేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామస్తులు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా మండల పూజ నిర్వహించారు. ప్రతాప్‌రెడ్డి గు రుని స్వామి, ప్రభాకర్‌రెడ్డి గుర ుస్వాముల ఆధ్వర్యంలో పాలా గణ పతి శర్మ, పాలా సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ పురోహితుల మంత్రోచ్చరణ మధ్య మండల పూజ వేడుకలు ఘనంగా జరిగాయి. సుప్రభాతం, స్వామి వారి నిత్య పూజలు, ప్రణవపతాక ఆవిష్కరణ, సర్వ దేవత, పూజలు గణపతి హోమం, స్వామి వారి అభిషేకం, సహస్ర అర్చన తదుపరి నివేదన మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం మహాన్నదాన కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. వేదికపై అయ్యప్ప గణపతి ఉత్సవ మూర్తులకు



ప్రత్యేక పూజలు చేశారు. గోవిందు యాదగిరి ఆధ్వర్యంలో భజన పాటలు కళ్ల చెదిరే విద్యుత్ వెలుగులు గ్రామమంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. ఈ మహోత్సవంలో అన్ని మాలధారుల స్వాములు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పదునెట్టాంబడిసి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హారతులను అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో పట్టణ ప్రాంతం భక్తి గీతాలతో మారు మోగింది. వివిధ గ్రామాల స్వా ములు భారీ ఎత్తున తరలివచ్చారు. దాతల సహకారంతో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట్‌రెడ్డి స్వామి, సుదర్శన్‌రెడ్డి స్వామి, సాంబశివుడు స్వామి, ఆలయ ప్రధాన కార్యదర్శి బాలరాజుగౌడ్, బాడీ లాంగ్వేజర్ గణేష్ స్వామి, నీలీ లక్ష్మయ్య, జనార్ధన్ స్వామి, తోటపల్లి కృష్ణ స్వామి, నరేష్ స్వామి, శ్రీనివాస్ స్వామి, లక్ష్మయ్య స్వామి, దనయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుస్తుల పంపిణీ

తిరుమలగిరి 16 ప్రభాతవార్త




తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని కవనెంట్ చర్చ్‌లో చిల్డ్రన్ క్రిస్మస్ సందర్భంగా ఫ్యామ్లి బేసిక్ కేర్ రెబ్బవరపు జేమ్స్ సహకారంతో అందించిన దుస్తులను 100 మంది పిల్లలకు స్థానిక ఎస్ఐ ప్రసాద్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిసి సోషల్ వర్కర్ అరుణ్‌కుమార్, స్యామేల్ సుధీర్, బద్రుపాల్ నాయక్, విజయ్, ఫల్సాన్ నాయక్, చర్చి పాస్టర్ ఇరుగు సంసోన్, లింగచారి, ప్రభుదాస్, పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చిలో మినీ క్రిస్టమస్ వేడుకలు

తిరుమలగిరి 16 ప్రభాతవార్త



ఈ నెల 25న క్రిస్టమస్ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాల్టీ సిఎస్ఐ మార్క్ చర్చిలో శనివారం ఇంటింటి క్యారల్స్, క్రీస్తు జన్మదిన మహోత్సవాల వేడుకల్లో యువకులు, మహిళలు సంఘ సభ్యులు హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ అంటూ ఆనందోత్సహాల మధ్య నిర్వహించారు. డయాసిస్ ఆఫ్ కరీంనగర్ వారి నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ప్రతి ఇంటికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ రెవ.పురుషోత్తం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్ పురుషోత్తం మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను వివరిస్తూ తన ప్రసంగం ప్రార్థన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఫాస్టేట్ సెక్రటరీ గంట సాల్మన్, ఫణిగిరి గ్రూప్ జిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంట యాకుబ్, ఫణిగిరి గ్రూప్ యూత్ సెక్రటరీ చింతపల్లి విజయ్, సంఘస్తులు పెరుమాళ్ల చిన్ని, మద్దెల ప్రభుదాస్, వరుణ్, సందీప్, ఉదయ్, నాగార్జున, జయశీల, అపరంజమ్మ, వసంత, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మట్టపల్లిలో ధనుర్మాస ఉత్సవాలు

మఠంపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభంకానునా ్నయని ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు మట్టపల్లిరావు,విజయ్‌కుమార్,ఆలయ కార్యనిర్వహణఅధికారి సిరికొండ నవీన్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పవిత్ర కృష్ణానదితీరంలో పవిత్ర క్షేత్రంగా విరాజిల్లుతున్న మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలోని గోదాదేవి సన్నిధినందు నేటి(ఆదివారం)నుండి ప్రతినిత ్యం ధనుర్మా సం సందర్భంగా తెల్లవారుజామున శ్రీమాన్ కుమ్మరికుంట్ల బదరీనారాయణాచార్యులచే తిరుప్పావై సేవాకాలం,మరియు విశేషఅర్చనలు ప్రతినిత్యం జరుగును.కావున విశేష కార్య క్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ధనుర్మాసం మొత్తం తమ గోత్రనామాలతో పూజలు జరిపించుకోవచ ్చని,ధనుర్మాసంలో స్వామి వారిని దర్శించుకుంటే పుణ్యం చేకూరుతుందని, భక్తుల ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు అన్నారు.

# ఉపాధి హామీ పనులను పకడ్బందీగా అమలు చేయాలి

మఠంపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం సమర్ధవంతంగా అమలయ్యేలా పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తగు చర్యలు తీసుకోవాలని హనుమంతులగూడెం సర ్పచ్ బారెడ్డి రజిత,మఠంపల్లి ఉపసర ్పంచ్ జాల కిరణ్ అన్నారు.శనివారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జరిగిన ఉపాధి హామీపథకంపై నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని,నిబంధనలకు అనుగుణంగా పనులుచేయాలని,అవకతవకలు జరగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని కోరారు.గత 5రోజలుగా ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందం చేపట్టిన సర్వే నివేదికను గ్రామసభలలో డిఆర్‌పిలు చదివి వినిపించారు.ఈకార్యక్రమంలో ఎస్ఆర్‌పి రమేష్,ఏపివో ఉమ,టీఏలు మల్సూ ర్,బుంగయ్య,నర్సి ంహ,సక్రునాయక్,ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఇందుగలలో బేటి బచావో బేటీ పడావో పై అవగాహన సదస్సు

మాడ్గులపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

బాల్యవివాహాలు, బృణహత్యలకు స్వస్తి పలికి ఆడపిల్లలను రక్షించాలి, చదివించాలని ఏసిడిఎస్ దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ బేటిపడావో బేటి బచావో కార్యక్రమ లక్ష్యం, బాలల హక్కులు, చట్టాలు, కిషోర బాలికలు తీసుకోవాల్సి న వ్యక్తిగత పరిశుభ్రత, బాలికల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 181తో పాటు 100 నెంబర్ పనితీరు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, రజని, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సునంద, ఎఎన్‌ఎం ఆశా వర్కర్లు గిరిజ నాగమణి, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు రేష్మ, నగేష్‌లతో పాటు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




# బాలుర వసతిగృహాన్ని తనిఖీ చేసిన ఎంపిపి గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని బిసిబాలుర వసతిగృహాన్ని శనివారం ఎంపిపి గూడెపు శ్రీనివాస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోవిద్యార్థులకు మెను సరిగ్గా అందిస్తున్నారా ..లేదా అని విద్యార్థులను అడిగి తెల ుసు కున్నారు.అలాగే వసతిగృహం పరిసరాలు పరిశుభ్రతను పరిశీలి ంచారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వై.మాధవరెడ్డి,సహాయ అధికారి ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

### - నాబార్డు డిడిఎం జయప్రకాష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని నాబార్డు డ ఇడిఎం జయప్రకాష్ అన్నారు. మంథని కెడిసిసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై మండలంలోని నాగెపల్లి, అడవిసోమన్‌పల్లి, మల్లారం, ఆరెంద గ్రామాల్లో శనివారం సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డిడిఎం జయప్రకాష్, మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్‌నేరాలు పెరిగిపోతున్నందున ఎటిఎం పిన్‌నంబర్లు ఓటిపి పాస్వర్డులు ఇతరులకు చెప్పకూడదన్నారు. అదేవిదంగా ఎటిఎం పిన్ నంబర్లను తరుచూ మార్చుకోవాలన్నారు. కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ మాటా ్లడుతూ నగదు రహిత లావాదేవాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. సహాకార సంఘం బ్యాంకులో క్రాప్ లోన్ ఉన్న ప్రతి ఒక్కరికి కెసిసి కార్డులు పొందాలన్నారు. ఎఫ్‌డిలపైన సాదారణ పౌరులకు 7.25శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డి కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్ ్థక స్తితిగతులు మెరుగు పర్చటానికి సహాకార బా ్యంకు సంఘాల ద్వార అందిస్తున ్న రుణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అదేవిదంగా సహాకార



బ్యాంకు ద్వార పాడిపవువులు, గొర్రెలు, పండ్లు, అయిల్ ఫాం తోటల పెంపకం, పాలిహౌస్‌లు, పవర్‌టెల్లర్లు, గోదాంలకు ట్రాక్టర్లు, హర్వేస్టర్లు,గోల్డులోన్లు, స్వయం సహాయక సంఘాలకు గృహనిర్మాణాలకు, కొనుగోల్లు, వ్యాపారస్థులకు, ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు, విదేశీ విదా ్య, మార్టిగేజ్,ఎస్‌ఎస్‌జి,జిఎల్‌జి, ఇండ్ల రిపేర్లకు, ఇంటిరీయల్ డెకరేషన్లకు మొదలైన వాటికి రుణాలు అందించనున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా గూగుల్‌పే, ఫోన్‌పే ఆన్‌లైన్ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు డిఇ దిలీప్‌కుమార్‌తో పాటు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## వన భోజనాల పోస్టర్ ఆవిష్కరించిన గౌడ సంఘం అధ్యక్షులు సంపత్

వేములవాడ, ప్రభాతవార్త.

నేడు ఆదివారం సంజీవయ్య పార్క్ నెక్లెస్ రోడ్డు, హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గోపా 42వ వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ గోపా ప్రెసిడెంట్ దూలం సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రంలో నెక్లెస్ రోడ్డులో గల సంజీవయ్య పార్కులో మధ్యాహ్నం 12గంటలకు కార్తీక వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసినందున గౌడ కుల బాంధవులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ వన భోజనాల కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, వివేక నందా గౌడ్, ప్రకాశం గౌడ్‌తోపాటు రాష్ట్రంలోని పలు పార్టీల గౌడ ముఖ్య



నాయకులు హాజరు కానున్నారని తెలిపరు. జిల్లా కార్యవర్గ సభ్యుడు పులి రాజు గౌడ్, సభ్యులు కైరీ లింగయ్య గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్, వంగ తిరుపతి గౌడ్, గోపా సభ్యులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ఎఐటియుసిని గెలిపించుకుందాం, సింగరేణిని కాపాడుకుందాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈసారి జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక ్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియ ుసిని గెలిపించుకొని, ప్రైవేటీక రణ నుంచి సింగరేణిని కాపా డుకోవాలని ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి ఓసిపి 2 సిహెచ్‌పిలో ఎఐటియుసి ఫిట్ సహాయ కార్యదర్శి అల్లి రమేష్ అధ్యక్షతన శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి పుట్టింది మొదలు ఇప్పటి వరకు ఎఐటియుసి యూనియన్ అనేక హక్కులను సాధించిన ఘనత ఉందని అన్నారు. అలాంటి హక్కులను మిగతా కార్మిక సంఘాలు కాలరాస్తూ కార్మికులకు తీరని నష్టాన్ని చేకూరుతున్నాయని అన్నారు. అలాంటి సంఘటాలకు సరైన గుణపాఠం చెప్పాలని, ఎఐటియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, జిగురు రవీందర్, బి.అన్నారావు, బి.శ్యాంసన్, గంధం సాంబ శివరావు, బుర్ర తిరుపతి, ఎన్.వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, నారాయణ, రాజ్‌కుమార్, కిషోర్, రాజేంద్ర ప్రసాద్, రాకేష్, సమ్మయ్య, మహేందర్, రాజశేఖర్, యాదగిరి తదితరులున్నారు.

## ఈ నెల 26న అరుణాచల గిరి ప్రదర్శనకు వేములవాడ నుంచి సూపర్ లగ్జరీ బస్సు

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 26న పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షణకు వేములవాడ బస్ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సును నడుపుతామని డిపో మెనేజర్ తెలిపారు. డిసెంబర్ 24వ తేదీ రాత్రి 8గంటలకు వేములవాడ బస్టాండ్ బయలుదేరిన బస్సు మరుసటి రోజు రాత్రి 9గంటల వరకు అరుణాచలంలో ఉంటుందని అన్నారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన తరువాత ఈ నెల 26వ తేదీ సాయంత్రం వేములవాడకు బయలుదేరుతుందని చెప్పారు. అరుణాచల గిరి ప్రదక్షణకు తెలంగాణ ఆర్టీసీ బస్సు ఒక్కొక్కరికి 4500 చొప్పున ప్యాకేజీ ఏర్పాటు చేసిందని, ఈ సదావకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించడంతో వేములవాడ కాంగ్రెస్ నాయకులు మొక్కు తీర్చుకునేందుకు శనివారం పాదయాత్రగా కొండగట్టు వెళ్లారు. పాదయాత్రకు బయలుదేరుతున్న నాయకులు, కార్యకర్తలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పార్టీ కండువా కప్పి సాగనంపారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీకి చెందిన లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్, హరీష్ ఉన్నారు.

# మంథని వార్త

## మంథని మున్సిపల్ కమీషనర్‌గా మల్లికార్జునస్వామి

### ఒక్కరోజులోనే బదిలీ అయిన బాలకృష్ణ

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ కమీషనర్‌గా గుట్టల మ ల్లికార ్జనస్వా మిని నియమిస్తూ రాష్ట్ర ప్రభు త్వ మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి అరవి ందకుమార్ శనివారం ఉత ్తర్వులు జారీ చేశారు. మంథని వ ున్సిపల్ కమీషనర్‌గా బాలకృష్ణను నియమిస్తూ శుక్రవారం ఉత్త ర్వులుజారీ చేయగా శనివారం ఆ ఉత్తర్వులను రద్దు చేసి తిరిగి మల్లికార్జునస్వామిని నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్‌గా బదిలీపై వస్తున్న మల్లికార్జున స్వామి గతంలో మంథని మున్సిపల్ కమీషనర్‌గా విదులు నిర్వహించారు. ఆసమయంలో వైన్‌షాపులను ట్రేడ్‌లైసెన్సు బకాయిల కోసం సీజ్ చేశారన్న ఆరోపణలపై అప్పటి ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకుంది మల్లికార్జున స్వామివివిధ మున్సిపాలిటీ కమీషనర్‌గా విదులు నిర్వహించి కోస్గి మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉత్తమ కమీషనర్‌గా జాతీయ అవార్డుతో పాటు రాష్ట్ర అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం మల్లికార్జున స్వామి బొల్లారం మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుండగా బదిలీపై మంథని మున్సిపాలిటికి కమీషనర్‌గా నియమించ బడ్డారు.

## నేడు మంత్రి శ్రీధర్‌బాబు మంథనికి రాక

### - ఘన స్వాగతానికి ఏర్పాట్లు పూర్తి

మంథని - ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యేగా 5వ సారి ఘనవిజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి గాభా ద్యత లు స్వీకరించి తొ లిసారిగా నేడు ఆదివారం వ ంథనికి మం త్రి శ్రీధర్‌బాబు వస్తున్న సందర్భంగా మండల ంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమా నులు పాల్గొని విజయ వంతం చేయాలని మంథని ఎంపిపి కొండ శంకర్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర మంత్రిగా భాద్యతలు స్వీకరించిన అనం తరం తొలిసారి మంథని నియె ాజకవర్గం కేంద్రానికి వస్తున్న సందర్బ ంగా ని యో జకవర్గం ప్రారంభమైన గొల్లపల్లి గ్రామం శివారు నుండి కార్యకర్తలు ఘ నస్వాగతం పలుకనున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మంథని మండలం ప్రారంభం నుంథని పట్టణం వరకు రెండువైపుల స్వాగత తోరణాలతో పాటు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికే విధంగా ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. మంథని పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో నిర్వహించే విజయోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు యూత్‌కాంగ్రెస్ నాయకులు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకున్నారు

- ప్రజల తీర్పు చూసైనా ప్రతిపక్షంలో మార్పురావాలి
- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కావాలి కోరుకుంటూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సభ్యులను అందించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారని రాష్ట్ర ప్రజల తీర్పును చూసైనా ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో మార్పురావాలని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులు ఇందిరమ్మ రాజ్యం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవారికి న్యాయం జరిగిందని ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ లభించిందన్నారు. సామాజిక న్యాయం కేవలం ఇందిరమ్మ రాజ్యంలో దొరికిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. 2014కు ముందు అసెంబ్లీలో ఎవరిబలం ఎంతో తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైన ప్రతిపక్ష సభ్యులు పూర్తి సమాచారం తెలుసుకుని మాట్లాడాని ఆయన వారికి హితవు పలికారు.



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పూజారి గౌతమి



**మొదటి పేజి తరువాయి..**

మంచిర్యాలలో కలెక్టర్‌గా ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు. స్థానిక సంస్థలకు ఇంచార్జి కలెక్టర్‌గా ఉన్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌతం రెడ్డి నుంచి గౌతమి చార్జ్ తీసుకున్నారు. అనంతరం ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, డిఆర్‌డిఓ నక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్‌లు అన్వేష్, ఫాసత్ అలిబేగ్, డిపిఓ రవీందర్, మైనింగ్ ఏడి సైదులు, జిల్లా పౌర సంబందాల అధికారి మామిండ్ల దశరథంతో పాటు పలువురు అధికారులు కలిశారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

- ప్రతి గడపకు కేంద్ర పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్
- జెండా ఊపి వికసిత్ యాత్రను ప్రారంభించిన బండి





**కరీంనగర్ ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మారుమూల గ్రామాల్లోని ప్రజలకు అవగాహన పెంపొందించడంతోపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చేయడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అంతకుముందు ప్రచార రథంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ.. వికసిత భారత్ లక్ష్యాలను, ఉద్దేశాలను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గడిచిన పదేళ్లలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. గొంతెత్తి మాట్లాడలేని పేదల కోసం గొప్ప గొప్ప పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నారని, దేశంలో 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు నిర్మించారని స్పష్టం చేశారు. కోట్లాది మంది రైతులకు సబ్సిడీపై ఎరువులు అందిస్తున్నారని తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు వ్యవసాయ పెట్టుబడి నగదు జమ చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద ఉచితంగా కోట్లాది మందికి గ్యాస్ కనెక్షన్‌లు అందించారని తెలిపారు. కేంద్రం అమలు చేసే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నట్లుగా ఇన్నాళ్ళు బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందాలనుకున్నారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులకు ఈ పథకాలను చేరువ చేయాలనే ప్రధాన లక్ష్యంతోనే వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని మోడీ ప్రారంభించారని వెల్లడించారు. అధికారులు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలనీ, నిజాయితీగా కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందని లబ్ధిదారులకు వేగంగా వాటిని చేరేలా చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని మారుమూల గ్రామాల్లోని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు కూడా అర్థమయ్యేలా వివరించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. టెక్నాలజీలో దూసుకుపోతున్న యువతలో ఎవరైనా సొంతంగా స్టార్టప్ కంపెనీలు పెట్టుకోవాలనుకుంటే కేంద్రం ప్రోత్సహిస్తుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మాతృ వందన స్కీం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పథకాలకు సంబంధించి అర్హులుగా ఉండి, ఇప్పటివరకు నమోదు చేసుకొని వారికి ఆ పథకాలు అందేలా చర్యలు అధికారులు తీసుకోవాలని కోరారు. కులాలు, మతాలు, వర్గాలు, వర్ణాలకు అతీతంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో మోడీ చెప్పినట్లుగా ఈ దేశంలో ఉన్న కులాలు నాలుగే అని, అవి కేవలం పేదలు, యువత, మహిళలు, రైతులు అని స్పష్టం చేశారు. ఈ నాలుగు కులాలు అభివృద్ధి చెందితేనే దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకే ఈ నాలుగు కులాల సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. అట్టడుగున ఉన్న ప్రతి పేదవారికి సైతం ప్రభుత్వ పలాలు అందాలన్నారు. మారుమూలన ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని దీంతో భారత్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్ది విశ్వగురుగా మార్చాలన్నదే మోడీ లక్ష్యమన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు నిర్వహించే విధులు వారి గౌరవాన్ని పెంపొందించేలా ఉండాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు నిర్వహించే విధులు వారి గౌరవాన్ని పెంపొందించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా శిక్షణ కేంద్రంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జూనియర్ అసిస్టెంట్‌లు, పంచాయతీ సెక్రటరీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం నిర్వర్తించే బాధ్యతలు మన గౌరవాన్ని పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. మారుతున్న కాలంలో పుస్తకం, పెన్ను వంటివి మనకు దూరం అవుతున్నాయని, కాని ప్రతి ఒక్కరు వారి నిత్య విధులలో భాగంగా వారికి ఎదురయ్యే సమస్యలను, విషయాలను, సంఘటనల గురించి నోట్ చేసుకోవడం ద్వారా ఆ విషయం ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని, తద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను త్వరగా అర్థం చేసుకోని సునాయాసంగా పరిష్కరించగలుగుతామని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎద్దైన పనిని పూర్తిచేయాలంటే దాని కొరకు ఎక్కువ సమయాన్ని ఆఫీసులో కేటాయించడం కాదని, పనిపై స్పష్టత చిత్తశుద్ధితో సీరియస్‌గా పనిచేస్తే తక్కువ సమయంలోనే పని పూర్తి చేయగలుగుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు కచ్చితమైన లక్ష్యాన్ని నిర్ధేశించుకొని కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు మరొకరికి గౌరవాన్ని ఇస్తూ, బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ విధులను నిర్వహించినప్పుడే మీరు నాయకత్వం వహించగలుగుతారని తెలిపారు. పనిపూర్తి చేయడంలో మరోకరిని ప్రేరణ తీసుకోవడం కాదని, మీద్వారా మీరు ప్రేరేపితులు కావాలని, సరైన సమయంలో సరిగ్గా వ్యవహరించి సమస్యలను పరిష్కరించి ఉన్నతంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ సెంటర్ అధికారి శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.






వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364